# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంచిక :02 సంపుటి :182 ఎడిటర్ : వి. శ్రీనివాసరావు పేజీలు :8 మంగళవారం సెప్టెంబర్ 23 2025


## నేను ఐటీ గురించి మాట్లాడినా

# వ్యవసాయంపైనే ఆలోచన

**ప్రతి ఎమ్మెల్యే ప్రతి నెలా పొలాలను సందర్శించాలి**
**వ్యవసాయాన్ని లాభదాయకంగా చేయడమే లక్ష్యం**
**మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా ఉత్పత్తులుండాలి**
**రసాయన ఎరువుల ఎక్కువ వినియోగంతో ప్రజారోగ్యం, పంట ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం**
**రూ. 1000 కోట్ల భారమైనా ఆక్వాను ఆదుకునేలా చర్యలు**
**వ్యవసాయ, ఉద్యాన రంగాలపై సభలో ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్**
**వ్యవసాయంపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం**

2



"నేను ఐటీ గురించే మాట్లాడతానని అనుకుంటారు. నేను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని. నేను చేసిన పనులన్నీ రైతులకు ఉపకరించేవే. నీరు-చెట్టు, రిజర్వాయర్లు, చెక్ డ్యాములు, కాలువలు ఇలా ప్రతీ అంశాన్నీ వ్యవసాయ రంగానికి అనుకూలమైన ఆలోచనలే చేశాను. సాగునీరు, వ్యవసాయ రంగం అభివృద్ధికే నిర్ణయాలు తీసుకున్నాను. రైతు బజార్లు, మొబైల్ రైతు బజార్లలో ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించేలా చేస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

సోమవారం అసెంబ్లీలో వ్యవసాయ శాఖపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే వ్యవసాయశాఖ పరంగా తీసుకుంటున్న నిర్ణయాలు, రైతులకు లబ్ధి చేకూర్చిన అంశాలను చెప్పడంతో పాటు భవిష్యత్తులో రైతు సంక్షేమం కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నామనే విషయాలను ముఖ్యమంత్రి తన ప్రసంగంలో వివరించారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు



శాసనసభ సమావేశాలకు హాజరుకావడం వైసీపీ అధినేత జగన్ బాధ్యత కాదా అని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సూటిగా ప్రశ్నించారు. కనీసం తన సొంత నియోజకవర్గమైన పులివెందుల సమస్యలైనా సభ దృష్టికి తీసుకురావాలన్న ఆలోచన ఆయనకు లేదా అని నిలదీశారు. వైసీపీ ఎప్పుడూ కులాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నమే చేస్తుందని, ఆ పార్టీ చర్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.జగన్ ఎక్కడికైనా స్వేచ్ఛగా వెళ్లవచ్చని, ప్రభుత్వం ఎలాంటి గృహ నిర్బంధాలు విధించబోదని లోకేశ్ స్పష్టం చేశారు. అయితే, శాంతిభద్రతలకు భంగం కలిగించాలని చూసినా, పెట్టుబడిదారులను భయపెట్టే ప్రయత్నాలు చేసినా కఠినంగా వ్యవహరిస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వారం మొత్తం కీలక సమావేశాలతో తీరిక లేకుండా ఉన్నారని, ఆరోగ్యం దృష్ట్యా ఎక్కువగా తిరగవద్దని చెప్పినా ఆయన ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్నారని లోకేశ్ తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల గురించి మాట్లాడుతూ, వచ్చే ఏడాది జనవరి నాటికి ఏపీలో క్వాంటం కంప్యూటర్ అందుబాటులోకి వస్తుందని ప్రకటించారు. అక్టోబర్ నుంచి రాష్ట్రానికి వరుసగా పెట్టుబడులు ఆకర్షించేందుకు పారిశ్రామికవేత్తలతో చర్చిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా నిర్విరామంగా కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా రాష్ట్రాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయని లోకేశ్ అభిప్రాయపడ్డారు.

జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అక్టోబర్‌లో భారీ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవ్' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 50 వేల కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ఈ కార్యక్రమాలను అక్టోబర్ 19 నాటికి పూర్తి చేస్తామని లోకేశ్ పేర్కొన్నారు

## యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే అవుతుంది

: రాజ్ నాథ్ సింగ్

-మొరాకో పర్యటనలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి రాజ్ నాథ్ ప్రసంగం
-పీవోకే ప్రజలు మేం కూడా భారతీయులమే అంటున్నారని వెల్లడి
-పీవోకే తనంత తానే భారత్ లో విలీనం అవుతుందని వ్యాఖ్యలు



2

## జీఎస్టీ సంస్కరణల వల్ల తెలంగాణకు

# రూ.7 వేల కోట్ల నష్టం:

**-కేంద్రం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్న సీఎం రేవంత్**
**-నష్టపరిహారంగా ఐదేళ్ల పాటు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (VGF) ఇవ్వాలని డిమాండ్**
**-ఈ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విజ్ఞప్తి**
**-కేంద్రానికి లేఖ రాయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

సవరించిన వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లు సోమవారం నుంచి అమల్లోకి రావడంతో తెలంగాణ రాష్ట్రానికి సుమారు రూ. 7,000 కోట్ల భారీ నష్టం వాటిల్లుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాలపై ఇలాంటి భారాలు మోపుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు. ఈ నష్టాన్ని కేంద్రమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సోమవారం సింగరేణి ఉద్యోగులకు బోనస్ ప్రకటించేందుకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓ ప్రశ్నకు సమాధానంగా సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. కొత్త జీఎస్టీ విధానం వల్ల తగ్గే ఆదాయాన్ని పూడ్చేందుకు కేంద్రం ఐదేళ్ల పాటు వయబిలిటీ గ్యాప్

2



ఫండింగ్ (%ఎ+ఫీ%) అందించాలని కోరారు. "జీఎస్టీ శ్లాబుల్లో మార్పుల వల్ల ఆదాయం కోల్పోతున్న రాష్ట్రాలను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసుకున్న ఆదాయం ప్రకారమే ప్రణాళికలు సిద్ధం చేసుకుందని, ఇప్పుడు ఈ నష్టం వల్ల వాటిపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు.

## 12 గంటల పని విధానం దారుణం..

### కార్మిక హక్కులు కాలరాస్తున్నారు: బొత్స

-కూటమి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని బొత్స విమర్శ
-పని గంటలు 8 నుంచి 12కు పెంచే బిల్లుపై తీవ్ర ఆగ్రహం
-ప్రభుత్వ వైఖరికి నిరసనగా మండలి నుంచి వాకౌట్ చేసినట్లు వెల్లడి

2



## పసికందు మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### - కలెక్షన్లపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదా? అని ప్రశ్న

108 అంబులెన్స్ సరైన సమయానికి రాకపోవడంతో ఓ పసికందు ప్రాణాలు కోల్పోయిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన అత్యవసర సేవలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆయన మండిపడ్డారు.



2

## ఇకపై ఇది తెలంగాణ భవన్ కాదు..

# 'జనతా గ్యారేజ్':

**-ఆర్ఆర్ఆర్ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని కేటీఆర్ హామీ**
**-సమస్యల పరిష్కారానికి తెలంగాణ భవన్‌లో న్యాయవాదుల సాయం-అలైన్‌మెంట్లు మార్చడం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని విమర్శ**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై తెలంగాణ భవన్ కేవలం పార్టీ కార్యాలయం కాదని, ప్రజల సమస్యలు పరిష్కరించే 'జనతా గ్యారేజ్' అని ఆయన ప్రకటించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఇక్కడికి రావచ్చని, న్యాయ సహాయం కోసం నిపుణులైన న్యాయవాదులు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ వల్ల నష్టపోతున్న రైతులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు



2

# నేను ఐటీ గురించి మాట్లాడినా వ్యవసాయంపైనే ఆలోచన

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రతి నిర్ణయమూ రైతు కోసమే తీసుకుంటున్నానని, వ్యవసాయాన్ని లాభదాయకం చేసే అంశం మీదే ప్రతి నిమిషం ఆలోచిస్తున్నానని స్పష్టం చేశారు. వ్యవసాయం మీద ఆధారపడే ఆర్థిక వ్యవస్థ మనది. అందుకే ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలని నిర్ణయించామని, ప్రతి పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చూస్తున్నామని అన్నారు. అందుకే రకరకాల పంటలను ప్రోత్సహిస్తున్నామని, ఆక్వాను ప్రోత్సహిస్తున్నామని, వ్యవసాయాన్ని ఓ పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని, ఏ పంట వేస్తే గిట్టుబాటు ఉంటుందో చూసి ఆ పంటలు వేసేలా ప్రోత్సహిస్తామని చెప్పారు.

ప్రజాప్రతినిధుల పొలం బాట

"ప్రతీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నెలకు ఒక్క రోజు పొలం దగ్గరకు వెళ్లి రైతులతో మాట్లాడాలి. అక్టోబరు నుంచి ప్రతీ నెలా రైతుల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు విని పరిష్కారం చేస్తాం. ఈ మేరకు కార్యాచరణ రూపొందిస్తాం. ప్రజా ప్రతినిధులు రైతుల వద్దకు వెళ్లి... ప్రభుత్వం రైతుల గురించి ఎలాంటి ఆలోచన చేస్తోంది... వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడం కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటోందని వివరించాలి. ప్రతీ ప్రజా ప్రతినిధి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. పురుగు మందులు, ఎరువుల వాడకంలో దేశంలోనే రెండో స్థానంలో ఏపీ ఉంది. తెగుళ్లను గుర్తించి నివారణ చర్యల కోసం డ్రోన్లను వాడొచ్చు. అమెరికా తీసుకున్న నిర్ణయం వల్ల ఆక్వాలో అగ్రస్థానంలో ఉన్న ఏపీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. రైతులకు సంపద రావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. సాగు ఖర్చులు తగ్గించడానికి సాంకేతికతతో రైతును ఆదుకుంటాం" అని స్పష్టం చేశారు.

యూరియాపై విమర్శలు చేసే వారు తీసుకునేది సర్టిఫికేషన్ ఆహారమే

"రైతులకు వాస్తవాలు చెప్పి పురుగుమందులు, ఎరువులు వాడుతుంటే వారికి అవగాహన కల్పించాలి. వరదలు, వర్షాలతో ఎరువు కొట్టుకుపోవటం వల్ల బూస్టర్ డోస్ ఇచ్చారు. రాష్ట్రంలో 1.16 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది అదనంగా పంట వేశారు. 25 శాతం మేర యూరియా ఎక్కువ వినియోగించారు. దాణా పెంచడానికి కూడా యూరియాను వినియోగించుకున్నారు. ఖరీఫ్ సీజన్ కు 16.70 లక్షల మెట్రిక్ టన్నుల మేర యూరియా అలాట్మెంట్ వచ్చింది. ప్రస్తుతం 5.54 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రంలో అందుబాటులో ఉంది. యూరియా ఎక్కువ వినియోగించటం వల్ల పాలు కూడా కలుషితం అవుతున్నాయి. యూకలిప్టస్, పసుపు లాంటి పంటలకు కూడా యూరియా వాడేస్తున్నారు. రాష్ట్రంలో హెక్టారుకు సగటున 255 కేజీల మేర యూరియా వినియోగం జరుగుతోంది. తద్వారా భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. భూసారం కూడా దెబ్బతింటోంది.

ప్రజారోగ్యంతో పాటు పంట ఆరోగ్యంపై కూడా తీవ్రమైన ప్రభావం పడుతోంది. కొత్త తెగుళ్లతో పంటలు దెబ్బతింటున్నాయి. రసాయనాలు, యూరియా అధిక వినియోగంపై రైతుల్ని చైతన్యపర్చాల్సి ఉంది. ఫెర్టిలైజర్ల వినియోగం వల్ల మార్కెట్ ఉండదు. పీఎం ప్రణామ్ కింద రసాయన ఎరువుల వినియోగం తగ్గించిన రైతులకు రూ.800 సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాకే బదిలీ చేస్తాం. టెస్టింగ్ అండ్ ట్రేసింగ్ వల్ల రైతులు నష్టపోకూడదు. బాధ్యతలేని నాయకులు ఎరువులు ఇవ్వలేదని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. సర్టిఫికేషన్ ఇచ్చిన ఆహారాన్నే తీసుకుంటున్న ఆ నేతలు రైతులను మోసగిస్తున్నారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న రైతు ప్రభుత్వం కూటమిది. రైతులు ఉత్పత్తి చేసే పంటలపై శ్రద్ధపెట్టాలి, సేంద్రీయ ఎరువులు ఉపయోగించి, రసాయన పురుగు మందులు తగ్గించి నాణ్యమైన ఉత్పత్తులు పండిద్దాం" అని చంద్రబాబు చెప్పారు.

సాగు విస్తీర్ణం పెరిగింది

"సమర్ధ నీటి నిర్వహణ కారణంగా అన్ని రిజర్వాయర్లల్లో నీటితో కళకళలాడుతున్నాయి. నెల్లూరులో ఎప్పుడూ ఒక పంటే వేస్తారు. ఈసారి అక్కడ రెండు పంటలు వేశారు. రైతులకు సమృద్ధిగా నీరు అందుతుండడంతో పంటలు విరివిగా వేస్తున్నారు. అదే దిశలో మేమూ రైతు సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకుంటున్నాం. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రూ.20 వేలు రైతుల ఖాతాలో వేస్తున్నాం. తొలి విడతగా రూ.7 వేల చొప్పున మొత్తంగా రూ.3,173 కోట్లు రైతుల ఖాతాలో వేశాం. ఉల్లి ధరలు పడిపోతే హెక్టారుకు రూ.50 వేల నష్ట పరిహారం ప్రకటించాం. ఈ స్థాయిలో ఉల్లి పంటకు నష్టపరిహారం గతంలో ఏ ప్రభుత్వమూ ఇవ్వలేదు. అలాగే టమాటో ధర పడిపోయినా ప్రభుత్వం 1267 మెట్రిక్ టన్నుల టమాటాలను కొనుగోలు చేసి రైతులను ఆదుకుంది. మామిడికి రూ.194 కోట్ల మేర అదనంగా చెల్లింపులు చేసి రైతును ఆదుకున్నాం. మిర్చి, కోకో, పత్తి, పొగాకు రైతులను అన్ని రకాలుగా ఆదుకున్నాం. ప్రకృతి సేద్యాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. సమర్ధ నీటి నిర్వహణ ద్వారా ప్రతీ ఎకరాకూ నీటిని ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాం.

అగ్రిటెక్ లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణకు ఎక్కువ ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. కిసాన్ డ్రోన్స్ ద్వారా రైతులకు సేవలు అందిస్తున్నాం. రుతుపవనాల కారణంగా ఈసారి చాలా చోట్ల భారీ వర్షాలు కురిశాయి. మైక్రో ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉంది. అనంతపురంలో అమలు చేసిన మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ ను నమూనాగా తీసుకుని ప్రధాని మోదీ గుజరాత్ లో అమలు చేశారు. అందుకే దేశంలో ఈ రెండు రాష్ట్రాలు మైక్రో ఇరిగేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్నాయి. 90 శాతం సబ్సిడిని మైక్రో ఇరిగేషన్ వినియోగించే రైతులకు అందిస్తున్నాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా లక్ష హెక్టార్లకు 15 టీఎంసీల నీరు ఆదా అవుతుంది. ఏడేళ్లలో 105 టీఎంసీల నీరు ఆదా అయినట్టే. అలాగే రూ 434 కోట్ల విలువైన 10,871 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఆదా అవుతుంది. అలాగే 364 లక్షల పని దినాలు కూడా ఆదా చేసుకున్నట్టే. దీని విలువే రూ.1820 కోట్ల మేర ఉంటుంది. 35 వేల టన్నుల యూరియా కూడా రైతులకు ఆదా అవుతుంది. మొత్తంగా రూ.8 వేల కోట్ల అదనపు ఆదాయాన్ని రైతులు సాధించినట్టే. ఉద్యాన రంగానికి సంబంధించి క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఫుడ్ ప్రాసెసింగ్ పైనా ప్రధానంగా దృష్టి పెట్టాం. ఈ రంగంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా గరిష్టంగా ఆదాయం సాధించే అవకాశం ఉంది" అని చంద్రబాబు వివరించారు.

మెరైన్ ఎకానమీపై శ్రద్ధ పెడతాం

"ఆక్వా కల్చర్ తో పాటు వ్యవసాయ ఉత్పత్తుల్లోనూ ఏపీ నెంబర్ వన్ గా మారే పరిస్థితి తీసుకువస్తాం. ట్రంప్ అధిక టారిఫ్ ప్రభావం కొన్నింటిపై పడుతోంది. రూ.21 వేల కోట్ల ఆక్వా ఎగుమతులు ఏపీ నుంచే జరుగుతున్నాయి. టారిఫ్ పెరిగిపోవటం వల్ల ప్రత్యామ్నాయాలను ఆలోచిస్తున్నాం. రిజిస్ట్రేషన్లు చేసుకుంటే జోన్లకు అతీతంగా అక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ను అందిస్తున్నాం. రూ. 1000 కోట్ల భారం పడినా ఆక్వా రైతును అదుకునేలా చర్యలు చేపట్టాం. ఆక్వా ఫీడ్ కూడా కేజీకి రూ.9 చొప్పున ధర తగ్గించేలా కంపెనీలతో మాట్లాడాం. ఆక్వాకు కొత్త మార్కెట్లను అన్వేషించేలా కేంద్రంతో సంప్రదింపులు జరిపాం. ప్రత్యామ్నాయంగా దేశీయంగా వినియోగాన్ని పెంచేలా చూస్తాం. మెరైన్ ఎకానమీని పెంపొందించడంలో భాగంగా సీవీడ్ కల్చర్ పై కూడా దృష్టి పెడుతున్నాం. ఈ రంగంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. సీవీడ్ ద్వారా పెద్ద ఎత్తున ఆదాయం ఆర్జించే అవకాశం ఉంటుంది" అని సీఎం చెప్పారు.

రాష్ట్రానికి అతి పెద్ద ఆదాయ వనరు వ్యవసాయ రంగమే

"రాష్ట్రంలో 35 శాతం జీఎస్డీపీ వ్యవసాయ ఆధారితంగానే వస్తోంది. వ్యవసాయ రంగం ద్వారా రూ. 5.17 లక్షల కోట్లు, పారిశ్రామిక రంగం ద్వారా రూ. 3.40 లక్షల కోట్లు, సేవల రంగం ద్వారా రూ. 6.12 లక్షల కోట్ల గ్రాస్ వాల్యూ ఎడిషన్ వస్తోంది. ఒక్క పశు సంవర్ధక రంగం నుంచే రూ.1.95 లక్షల కోట్ల జీవీఏ వస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవల రంగం నుంచి రూ. 17.12 లక్షల కోట్ల జీవీఏను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ రంగాల్లో 17.11 శాతం వృద్ధి రేటు నమోదయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆహార అలవాట్లు మారుతున్నాయి. దీనికి అనుగుణంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాల్సి ఉంది.

రాష్ట్రంలో లైవ్ స్టాక్ ద్వారా 19 లక్షల మందికి నేరుగా జీవనోపాధి కలుగుతుంది. భవిష్యత్తులో అతిపెద్ద ఆర్థిక లావాదేవీలకు ఆస్కారం ఉన్న రంగంగా లైవ్ స్టాక్ ఉంటుంది. ఉద్యాన రంగం రాష్ట్రంలో రెండో గేమ్ చేంజర్ గా మారుతుంది. 18.57లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు పండిస్తున్నాం. కూరగాయలు, పండ్లు, మసాలా దినుసులు తదితరాలను పెద్ద ఎత్తున పండించుకునే అవకాశం ఉంది. హార్టికల్చర్, ఆక్వా కల్చర్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని సమకూర్చే రంగాలుగా మారతాయి. 2029 నాటికి రాష్ట్రంలో ఉద్యాన పంటలను 25 లక్షల హెక్టార్లకు పెంచుతాం. సమీప భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ దేశానికి హార్టికల్చర్ హబ్ గా మారుతుంది" అని ముఖ్యమంత్రి వివరించారు.

# 28 నుంచి సరస్ ఎగ్జిబిషన్

## - జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి



- విజయనగరం:

విజయనగరం ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 28 నుంచి అక్టోబరు 8 వరకు అఖిలభారత డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన (సరస్ ఎగ్జిబిషన్) నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటుకు సంబంధించి తమ ఛాంబర్లో శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

లోయర్ ట్యాంకుబండ్ రోడ్డులోని మాన్సాస్ గ్రౌండ్ను ఎగ్జిబిషన్కు సిద్ధం చేయాలని చెప్పారు. ఈ ప్రదర్శనలో మన , రాష్ట్రంతోపాటు 18 రాష్ట్రాలకు చెందిన డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఆహార పదార్ధాలు, తినుబండారాలు, దుస్తులు, వస్త్రాలు, వివిధ రకాల కలంకారీ వస్తువులు, ఆయుర్వేద ఉత్పత్తులు, గృహోపకరణాలు, మహిళాసంఘాలు సృజనాత్మకతతో సృష్టించిన కళాకృతులను విక్రయానికి ఉంచుతున్నట్లు చెప్పారు. దీనికోసం సుమారు 220 స్టాల్స్ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ఏడాదిలాగే ఇక్కడ కూడా సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన కూడా ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వారు ఇబ్బంది పడకుండా తగిన వసతి, భోజన సదుపాయాలను కల్పించాలని చెప్పారు. అలాగే ఈ ప్రాంతంలో త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్రాధమిక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని, ప్రదర్శన నిర్వహించేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జెసి ఎస్.సేథు మాధవన్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, డిఈఓ మాణిక్యంనాయుడు, డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, ట్రాన్స్కో ఎస్ఈ లక్ష్మణరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 12 గంటల పని విధానం దారుణం..

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా విమర్శించారు. కార్మికుల పని గంటలను 8 నుంచి 12 గంటలకు పెంచుతూ ప్రభుత్వం బిల్లు తీసుకొచ్చిందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్లో మాట్లాడిన ఆయన, ఎన్నో ఏళ్ల పోరాటంతో కార్మికులు సాధించుకున్న హక్కులను హరించేలా ఈ బిల్లు ఉందని దుయ్యబట్టారు.ఇంత హడావుడిగా ఈ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టాల్సి వచ్చిందని బొత్స ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ బిల్లులో మహిళా కార్మికుల భద్రతకు సంబంధించి కూడా ఎలాంటి స్పష్టత లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా తాము సభ నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా, జీఎస్టీ అంశంపై చర్చ సందర్భంగా తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని బొత్స ఆవేదన వ్యక్తం చేశారు. "చపాతీ, రోటీపై జీఎస్టీ లేదంటున్నారు. మరి ఇడ్లీ, దోశపై పన్ను ఉందా? లేదా? అని అడిగితే ప్రభుత్వం నుంచి సమాధానం లేదు. ఆన్లైన్లో ఫుడ్ ఆర్డర్ చేస్తే 18 శాతం అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ విషయంపై జీఎస్టీ కౌన్సిల్లో మాట్లాడాలని సూచించినా పట్టించుకోలేదు" అని ఆయన విమర్శించారు. చేనేత కార్మికులకు అవసరమైన ముడి సరుకులపై జీఎస్టీని తొలగించమని కోరినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన నోట్ను చదివి వెళ్లిపోవాలన్నట్లుగా వారి వైఖరి ఉందని బొత్స సత్యనారాయణ ఆరోపించారు.

# పసికందు మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

108 అంబులెన్స్ సరైన సమయానికి రాకపోవడంతో ఓ పసికందు ప్రాణాలు కోల్పోయిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన అత్యవసర సేవలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఘటనకు సంబంధించిన వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి, ప్రభుత్వ తీరును తప్పుబట్టారు."కుయ్.. కుయ్.. మూగబోతోంది. ప్రజల ప్రాణాలు పోతున్నాయి. ప్రజల ప్రాణాలకు భరోసా ఇచ్చే 108 సర్వీసులకు చంద్రబాబు ప్రభుత్వం ఉరివేస్తోంది. పాడేరు సమీపంలోని ముల్లుమెట్టకు చెందిన నిండు గర్భిణీని ఆస్పత్రికి తరలించేందుకు 108 రాకపోవడంతో ఆటోను ఆశ్రయించాల్సి వచ్చింది. చివరకు ఆటోలోనే ప్రసవం జరిగింది. వైద్యం అందక ఆటోలోనే శిశువు మరణించింది. వైసీపీ హయాంలో అంబులెన్స్లు, పట్టణ ప్రాంతాల్లో ఫోన్ చేసిన 15 నిమిషాల్లోగా 108 రావాలన్న నిబంధన ఉంటే, దాన్ని అధిగమిస్తూ 12-14 నిమిషాల్లోనే చేరుకునేవి. గ్రామీణ ప్రాంతాల్లో 20 నిమిషాల్లో చేరుకోవాలని నిబంధన ఉంటే, 16-17 నిమిషాల్లోనూ, గిరిజన ప్రాంతాల్లో 30 నిమిషాల్లో చేరుకోవాలని నిబంధన ఉంటే, దీన్నికూడా అధిగమిస్తూ 22 నిమిషాల్లోనే చేరుకుని 108లు సేవలందించాయి. మరి ఎందుకు ఇప్పుడు చేరుకోవడం లేదు? ఫోన్ చేసినా ఎందుకు రావడం లేదు? ప్రభుత్వం అన్నది పనిచేస్తేనేకదా! కలెక్షన్ల మీద తప్ప ప్రజలమీద ధ్యాస ఉంటేకదా!" అని విమర్శించారు.

# ఇకపై ఇది తెలంగాణ భవన్ కాదు..

# 'జనతా గ్యారేజ్':

. నల్గొండ, సూర్యాపేట, గజ్వేల్, సంగారెడ్డి నియోజకవర్గాల నుంచి వచ్చిన బాధితులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులతో తామే స్వయంగా రోజుల తరబడి చర్చలు జరిపి, మెరుగైన పరిహారం, ఇళ్లు ఇచ్చి ఒప్పించామని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయికి వెళ్లడానికే ముఖం చాటేస్తున్నారని ఆయన ఆరోపించారు.గతంలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే అలైన్మెంట్లు మార్చి రైతులను ఇబ్బందులకు గురిచేసిందని కేటీఆర్ విమర్శించారు. అలైన్మెంట్లు మార్చి పేదల జీవితాలతో ఆడుకోవడం కాంగ్రెస్కు కొత్తేమీ కాదని అన్నారు. ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ను శాస్త్రీయంగా ఖరారు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ పోరాటంలో రైతులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు గ్రామ గ్రామాన తీర్మానాలు చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని ఆయన రైతులకు సూచించారు. అలా చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి సమస్యను పరిష్కరిస్తాయని తెలిపారు.

# జీఎస్టీ సంస్కరణల వల్ల తెలంగాణకు రూ.7 వేల కోట్ల నష్టం

ఈ విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లి, తెలంగాణకు నష్టపరిహారం ఇప్పించేలా చొరవ చూపాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్రానికి లేఖ రాస్తారని తెలిపారు. గతంలో జీఎస్టీని ప్రవేశపెట్టినప్పుడు 14 శాతం కంటే ఎక్కువ ఆదాయం కోల్పోయిన రాష్ట్రాలకు కేంద్రం %ఎ+ఖీ% ప్రకటించిందని, ఇప్పుడు రెండో దశ సవరణల్లోనూ అదే విధానాన్ని మరో ఐదేళ్లు కొనసాగించాలని ఆయన సూచించారు.సెప్టెంబర్ 3న ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ఆందోళనలను వ్యక్తం చేశారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ వల్ల రాష్ట్రాల ఆదాయం తగ్గితే.. విద్య, వైద్యం వంటి నిత్యావసర సేవలు, సంక్షేమ పథకాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన ఆ సమావేశంలోనే నివేదించారు. నిధుల కొరత వల్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు నిలిచిపోయి, రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన హెచ్చరించిన విషయం తెలిసిందే.

# యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే అవుతుంది

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకునేందుకు యుద్ధం చేయాల్సిన అవసరం లేదని, అది తనంతట తానుగానే భారత్లో విలీనం అవుతుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. పీవోకేలో పరిస్థితులు మారుతున్నాయని, అక్కడి ప్రజలే పాకిస్థాన్ పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. మొరాకో పర్యటనలో ఉన్న ఆయన, అక్కడి భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.పీవోకేలో ప్రజలు పాకిస్థాన్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, స్వేచ్ఛ కోసం ఉద్యమిస్తున్నారని ఆయన తెలిపారు. "పీవోకేలో డిమాండ్లు ఇప్పటికే మొదలయ్యాయి. మీరు నినాదాలు వినే ఉంటారు. 'నేను కూడా భారతీయుడినే' (మెయిన్ భీ భారత్ హూన్) అంటూ అక్కడ నినాదాలు మిన్నంటున్నాయి. కాబట్టి మనం బలప్రయోగం చేయాల్సిన అవసరం రాదు" అని రాజ్నాథ్ వివరించారు. ఐదేళ్ల క్రితం కశ్మీర్ లోయలో సైనికులతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని తాను చెప్పానని ఆయన గుర్తుచేశారు.పీవోకేను తిరిగి చేజిక్కించుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' సమయంలో చేజార్చుకుందంటూ విపక్షాలు విమర్శలు చేస్తున్న తరుణంలో రాజ్నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మే 7న జరిగిన ఆ ఆపరేషన్లో భారత్కు పైచేయి ఉన్నప్పటికీ, కేవలం కాల్పుల విరమణ ఒప్పందంతో సరిపెట్టుకుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.ఇదే ప్రసంగంలో, ఇతర దేశాల చర్యలపై భారత్ సంయమనంతో వ్యవహరిస్తుందని రాజ్నాథ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై 50% సుంకాలు విధించినా, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు 25% జరిమానా విధించినా తాము వెంటనే స్పందించలేదని అన్నారు. "విశాల హృదయం ఉన్నవారు ప్రతీదానికి వెంటనే స్పందించరు" అంటూ ఆయన భారత దౌత్య వైఖరిని పరోక్షంగా సమర్థించుకున్నారు.

# జలమూల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

విజయనగరం: వర్షాకాలం నేపథ్యంలో కలరా వంటి జలమూల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. జీవన రాణి విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా విరేచనాలు, వాంతులు, శరీర నిస్సత్తువ, డీహైడ్రేషన్ లా%శీ%టి కలరా లక్షణాలు గమనించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలన్నారు.వ్యాధి వ్యాప్తి ప్రధాన కారణాలైన కలుషిత నీరు, కలుషిత ఆహారం నివారించాలన్నారు. అందుకు తప్పనిసరిగా మరిగించిన లేదా ఫిల్టర్ చేసిన నీరు తాగాలని, తినే ముందు, మరుగుదొడ్డికి వెళ్ళిన తర్వాత చేతులు కడుక్కోవాలని, శుభ్రమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని ఆమె సూచించారు. పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీలు, ప్రజా కార్యాలయాలు శుభ్రత పాటించాలని, పంచాయతీలు, మున్సిపల్ సంస్థలు శుద్ధి నీటిని మాత్రమే సరఫరా చేయాలని ప్రజలు ఎటువంటి లక్షణాలు గమనించినా ఆలస్యం చేయకుండా వైద్య సేవలు పొందాలని, స్వయంగా మందులు వాడకూడదని జిల్లా వైద్య ఆరోగ్యాధికారి విజ్ఞప్తి చేశారు.



# జీలుగుమిల్లి సర్కిల్ పరిధిలో 144 సెక్షన్

## శాంతి భద్రతలకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు - సిఐ హెచ్చరిక

జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): జీలుగుమిల్లి సర్కిల్ పరిధిలో జీలుగుమిల్లి బుట్టాయిగూడెం టీ నర్సాపురం మండలాల్లో 30 యాక్ట్ అమల్లో ఉందని సిఐ బి.వెంకటేశ్వరరావు తెలిపారు. శాంతి భద్రతలకు అంతరాయం కలిగించడం కానీ, శాంతి భద్రతలకు భంగం కలిగించే సమావేశాలు, ర్యాలీలు వంటి కార్యక్రమాలు పోలీసుల అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఏమైనా కార్యక్రమాలు నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించే కార్యక్రమాలు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సిఐ హెచ్చరించారు. ప్రత్యేకంగా ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే గొడవలను కుల,మత, రాజకీయ కోణంలోకి తిప్పే ప్రయత్నాలను సీఐ తీవ్రంగా ఖండించారు. సామాజిక విభేదాలు చిచ్చుపెట్టేలా ఎవరైనా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన, వాటిని షేర్ చేసిన సంబంధిత వ్యక్తులతో పాటు గ్రూప్ అడ్మిన్ పై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటేశ్వరావు హెచ్చరించారు.

# జాబ్ మేళ



Andhra Pradesh State Skill Development Corporation
Department of Skill Development& Training
Government of Andhra Pradesh
JOBMELA - DATED: 24-September-2025(Wednesday)

National Career Service | Skill AP APSSDC

| S.NO | Company Name | Job Role | Qualification | Work Location | Salary | Vacancies | Gender | Age Group |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Medplus Pharmacies | Pharmacist /CSA | ssc to any degree , D/B/M pharmacy | Piduguralla, Narasaraopet, Guntur and Across AP | 14000 to 22000 PM | 100 | Male/ Female | 18-35 |
| 2 | Aditya Organic ECO Technologies | Sales Representatives, Team Managers | SSC to Any Degree/Agricultural BSC/AG Diploma | Piduguralla, Karampudi, Gurajala, Narasaraopet, All Over Palnadu | Rs15000-20,000 PM | 20 | Male/ Female | 19-30 |
| 3 | Master Minds | Class Incharges,Hostel Incharges,Accountants,Campaus incharges,Admin,Telecallers | SSC/INTER/B.Com or M.Com/Any Degree | Guntur | Rs12000-30000/PM | 50 | Male/ Female | 19-35 |
| 4 | Kapston Service limited (ITC/MRF/Flipkart/Rane/Dmart/Zepto) | Machine Operator/Mechanical Maintanince/Electrical Maintaninace/Van Delivery Boys/Pickers/Packers/Auto Drivers | SSC/ITI/Inter/ Diploma/Any Degree | Guntur/Vijayawada/ Vizag/Hyderabad | 12000 to 25000 Per Month | 100 | Male/ Female | 18-35 |
| 5 | MRF Limited-TCC Plant | Machine Operator | Any Diploma, Degree & B. Tech | Naranamangalam, Tamilnadu | 20500 PM | 50 | Male | 18-25 |
| 6 | Innovsource Services Pvt Ltd-SBI Cards/HDB | BREs( Inside Bank) & RE, Team Leader, Lead Executives, RMs and Trainers, BDM and BRM, MIS Executives | Inter/Any degree | Piduguralla, Karampudi,Narasaraopeta, All Over Palnadu and Guntur District | 15000 to 35000 | 20 | Male/ Female | 18-35 |
| 7 | TVS Battery | Machine Operator | Any Degree | Thervoy, Kandrigai, Chennai | 17600 PM | 40 | Female | 18-26 |
| 8 | Tata Electronics | Assembling Operator&Quality | Inter,Diploma& Any Degree | Hosur | 17000 PM | 40 | Female | 18-26 |
| 9 | Airtel Payment bank | Business Development Executive | Inter/Any Degree | Piduguralla, All Over Palnadu, Guntur district | 15000+Incentives upto 7500 PM | 15 | Male/ Female | 19-35 |
| 10 | Skill Kraft | English & Soft Skills Trainer | Any Degree/Any B. Tech | Piduguralla, Gurazala, All Over Palnadu and Guntur | 13000 to 25000 PM | 30 | Male/ Female | 18-30 |

Venue: Govt. Junior College, Rasool Peta, Piduguralla, Gurazala Constituency, Palnadu District.
For More Details Contact-Srikanth (9492158153), Suresh (9100566581)
Website Link: https://naipunyam.ap.gov.in/user-registration

పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(%ఘ్రాూాణజ%) మరియు గవర్నమెంట్ జూనియర్ కళాశాల, పిడుగురాళ్ళ వారి అధ్వర్యంలో జాబ్ మేళను నిర్వహిస్తున్నారు.పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ. తమ్మాజి రావు గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.వి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఇ నెల 24-09-2025(బుధవారం) వ తేదిన, గవర్నమెంట్ జూనియర్ కళాశాల, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా నందు జాబ్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ ను గురజాల నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు సుమారు 10 కంపెనీలు పాల్గొంటున్నాయి, ఉదాహరణకు మెడ్ ప్లస్ ఫార్మసీ, ఆదిత్య ఆర్గానిక్ ఎకో టెక్నాలజీ, మాస్టర్ మైండ్స్, కపిస్తాన్ సర్వీసెస్, యం.ఆర్.ఎఫ్ లిమిటెడ్, ఇన్నోవ్ సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లెమిటెడ్, టి.వి.ఎస్ బ్యాటరీ, టాటా ఎలక్ట్రానిక్స్, ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ మరియు స్కిల్ క్రాఫ్ట్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేసారు.

# మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయి బ్రాహ్మణులు



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 500 / 82 అధ్యక్షులు ముసిడిపల్లి రమణ ప్రధాన కార్యదర్శి కరేటి నరసింహారావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుమార శివ కార్యదర్శి ముత్యాలు పై వారందరూ కలిసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్రంలో ఉన్నటువంటి మా నాయి బ్రాహ్మణ సోదరులందరూ మీ కూటమి ప్రభుత్వం మా కుల వృత్తి అయినటువంటి సెలూన్ షాపులకు 200 యూనిట్ల కరెంటును ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేశారు, అలాగే రాష్ట్రంలో అధికంగా గ్రామస్థాయి నుంచి మండల స్థాయి మున్సిపాలిటీ గ్రేటర్ వంటి నగరాలు అన్నింటిలో షాపులు లకు సంబంధించి కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేని చోట్ల కరెంటు సిబ్బంది మీయొక్క అమూల్యమైన 200 యూనిట్ల కరెంటు వాటికి విద్యుత్ శాఖ సిబ్బంది నిరాకరిస్తున్నందున వారికి రాయితీపై విద్యుత్తును అందించవలసిందిగా కోరుచున్నాము, అలాగే ప్రస్తుత నగరాల్లో ఇతర కులస్తులు యూని సెక్స్ స్పాల పేరుతో సెలూన్లను నెలకొల్పుతున్నారు వాటివలన తరతరాల నుంచి కుల వృత్తి చేసుకున్నటువంటి మాకు 200 యూనిట్లకరెంటు ను ఉచితంగా ఇస్తూ తదుపరి వచ్చినటువంటి యూనిట్లకు మాత్రమే బిల్లును చెల్లించే విధంగా తగు ఆదేశాలను జారీ చేయవలసిందిగా కోరుతున్న రాష్ట్ర సంఘం నాయి బ్రాహ్మణ అధ్యక్షులు ముసిడిపల్లి రమణ, యూత్ అధ్యక్షుడు చీమకుర్తి కృష్ణ చైతన్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఆంధ్రాలో బీసీలు ఐక్యతగానే ఉన్నారు

## -ఒకేసారి చాటి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్ర తెలంగాణలో బీసీలు ఐక్యత బాగానే ఉందన్నారు, రాబోయే రోజుల్లో బీసీల ఐక్యతతో రాజ్యాధికార దిశగా చైతన్యంగా మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు, అన్ని పార్టీలకు కొమ్ము కాయడమే కానీ పనిచేసే వారికి పదవులు లేక పోవడం చాలా బాధాకరమన్నారు, ఎదుటివారిని విమర్శించే కంటే బీసీలు ఐక్యతను చాటి చెప్పడమే ప్రధాన కర్తవ్యం అన్నారు, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు కూడా ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, బీసీల్లో ఎన్ని సంఘాలు ఉన్న అందరూ ఐక్యత అవ్వాల్సిన టైం దగ్గరకొచ్చిందన్నారు, బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం మాకు తగ్గ పరిధిలో కమిటీలు పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పంచాయతీ గోపాలపురం గ్రామం లో పోలు గురువారెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పామూరు మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి , ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి , సీనియర్ నాయకులు గట్ల విజయ భాస్కర్ రెడ్డి , శ్రీరామ్ శ్రీనివాసులు , పోలు బాలు రెడ్డి , కోటపాటి రమణారెడ్డి , పోలు మల్లికార్జున్ రెడ్డి , వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనండి..

## జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ని ఆహ్వానించిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమ నందన్..

లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ): అత్యంత ఘనంగా సోమవారం లేపాక్షి వీరభద్ర ఆలయంలో ప్రారంభమైన దసరా ఉత్సవాల్లో ఏదో ఒక రోజు ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమ నందన్ కోరారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ ఎస్పీ కార్యాలయాలలో చైర్మన్ ప్రత్యేకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు దీనిపై స్పందించిన అధికారులు తప్పకుండా దసరా ఉత్సవాల్లో పాల్గొంటామని తెలిపారు.

# కర్లపాలెం అయ్యవారు అమ్మవారు పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పాల మురళి గౌడ్





బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : కర్లపాలెం శ్రీ శ్రీ శ్రీ భద్రకాళి వీరభద్రుడు గుడి దగ్గర దసరా మహోత్సవాలు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి విగ్రహం పెట్టి ప్రత్యేక పూజలు జరుపుతున్న గుడి కమిటీ సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కర్లపాలెం మండలం బాపట్ల జిల్లా ఈ రాష్ట్ర దేశ ప్రజలందరూ పాడిపంటలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని మా కర్లపాలెం గుడిలో అమ్మవారిని పెట్టి ప్రత్యేక పూజలు జరుపుతున్నామన్నారు, ఈ కార్యక్రమానికి కర్లపాలెం మండలం బాపట్ల నియోజకవర్గం బాపట్ల జిల్లా ప్రజలందరూ కూడా అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు, ఈరోజు పూజా కార్యక్రమాల్లో బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ పాల్గొన్నారు స్వామివారు అమ్మవారు దీవెనలు అందరికీ ఉండాలని కోరారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం





చాట్రాయి మండలం (శుభోదయం న్యూస్) రిపోర్టర్ చంద్రశేఖర్: మనిషికి ఆరోగ్యం బాగోక పోతే ఆస్తి ఉన్నా,పదవులున్నా, ప్రతిష్ఠ ఉన్నా, జ్ఞానం ఉన్నా అన్నీ వృథాయే నని, అందుకే మన పెద్దలు "ఆరోగ్యమే మహాభాగ్యం"అని చెప్పారని చనుబండ సొసైటీ చైర్పర్సన్ మోరంపూడి శ్రీనివాస రావుతెలిపారు.సోమవారం ఉదయం చాట్రాయి మండలం చనుబండ, గ్రామంలో సచివాలయం 1 వద్ద "స్వస్త్ నారీ స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించడం జరి గింది. ఈ ఉచిత వైద్య శిబిర ప్రారంభానికి ముఖ్య అతిథిగా పాల్గొ ని మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడారు. వైద్యాధికారి డా. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం లో మహిళలకునోటి,రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ల స్క్రీనింగ్ చేసిసలహాలు ఇవ్వబడతాయనిచెప్పారు.ఐ సి డీ ఎస్ సూప ర్వైజర్ గాయత్రీ దేవి మాట్లాడుతూ సమ తూల్య ఆహారం తీసు కోవాలని,ఊబకాయాన్ని తగ్గించు కావాలని, వ్యాయామం చేసి మహిళలు ఆరోగ్యాన్ని కాపా డుకోవాలని సూచించారు. సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ ఇలాంటి మంచి పథకాలు ప్రవేశ పెట్టిన ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నాయనీ మోరంపూడి కొనియా డారు.రాష్ట్ర కూటమి ప్రభుత్వ సీ ఎం చంద్ర బాబు ఇప్పటివరకు రాష్ట్రంలో 1032 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చారనీ, ఒక్క నూజివీడు నియోజక వర్గంలోనే గృహ నిర్మాణ, సమాచా ర పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి చొరవతో 6 కోట్ల రూపాయల సీ ఎం రిలీ ఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చారనీ, ఎన్టీఆర్ వైద్యసేవ పేరుతో పేద ప్రజలకు చంద్రబాబు 25 లక్షల రూపాయల వరకూ ఆరోగ్య బీమా కల్పించా రని మోరంపూడి ప్రశం సించారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయ కులు,వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, అంగ న్వాడీ వర్కర్లు, హెల్ప ర్లు, పంచాయతీ సిబ్బం ది ,గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# భావన్నారాయణ స్వామి ఫోటోని నూతన కలెక్టర్ కి బహూకరించిన ఫోటోగ్రాఫర్ ముత్తయిపాలెం నాగరాజు



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : అంతర్జాతీయ అవార్డు తెచ్చిన బాపట్ల శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి వారి రథోత్సవం ఫోటోను బాపట్ల జిల్లా కలెక్టర్ గారికి బహూకరించిన ప్రముఖ ఫోటో గ్రాఫర్ (పి వి ఎస్) నాగరాజు,

# యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి రైన్ కోట్స్ వితరణ

శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్, ఆధ్వర్యంలో 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బందికి రైన్ కోట్స్,30 లాఠీలను వితరణ చేశారు.గతంలో కూడా ట్రాఫిక్ సిబ్బందికి హెల్మెట్లు,రేడియం జాకెట్స్,లైటింగ్ బాటెన్సు ఇవ్వడం జరిగినది.కావున ఇటువంటి స్వచ్ఛంద సేవ సంస్థ అయినటువంటి యంగ్ ఎంప్లాయ్ సోషల్ సర్వీస్ వారికి పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ సీఐ గోపి, పోలీసు ఇబ్బంది పాల్గొన్నారు .



# జాతీయ పెట్టుబడులు మరియు ఉత్పత్తుల కేంద్రం (నిమ్జ్)లో పరిశ్రమలు స్థాపించాలి

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): సెప్టెంబర్ 24న విజయవాడలో మహాధర్నా.... వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు.ప్రజాశక్తి పామూరు.జాతీయ పెట్టుబడులు మరియు ఉత్పత్తుల కేంద్రం నిమ్జ్ కు కేటాయించిన భూముల్లో ప్రభుత్వం పరిశ్రమలు స్థాపించాలని, లేదా ఆ భూములను సాగుకు యోగ్యంగా మార్చి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నిమ్జ్ ప్రాంతంలోని లింగన్నపల్లి, బోడవాడ, అయ్యన్నకోట గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం బృందం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ 2015 లో నాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పామూరు, పిసిపల్లి మండలాలలోని ఆరు గ్రామాల పరిధిలో 6,366.85 ఎకరాల పట్టా భూమి, 2,663.83 ఎకరాల ప్రభుత్వ భూమి, 3,003.24 ఎకరాల అసైన్మెంట్ భూమి మొత్తం 12,033.92 సేకరించి పారిశ్రామిక ఉత్పత్తుల కేంద్రాన్ని తయారు చేసేందుకు ఏపీఐఐసీకి ఆ భూములను అప్పగించే విధంగా ప్రకటన చేసిందని తెలిపారు. ఆ ప్రాంతంలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు 2015లో ఒక బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. పదేళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదని ఆయన అన్నారు. 1839.09 ఎకరాల ప్రభుత్వ భూమిలో రోడ్లు, విద్యుత్తు ఏర్పాట్లు చేసి ప్లాట్లు డెవలప్ చేసినా ఎటువంటి పరిశ్రమ రాలేదని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఏర్పాటుచేసిన ప్లాటు చుట్టూ రోడ్డు, ప్లాటు లోపల గుట్టలు పుట్టలో పెరిగి అడవి మాదిరిగా మారుతున్నదని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో దీని గురించి ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదని ఆయన విమర్శించారు. నేటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ఈ కాలంలో కూడా పరిశ్రమలు వచ్చే పరిస్థితి కనపడలేదని ఆయన అన్నారు. ప్రకాశం జిల్లా ఏర్పడి 55 ఏళ్లు గడుస్తున్నదని వెనకబడిన ప్రాంతాలతో ఏర్పడిన మన జిల్లా అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్య, రోడ్డు, రవాణా సౌకర్యాలు అభివృద్ధి చేయాలని అన్నారు. దానికి తగిన విధంగా పాలకులు శ్రద్ధ చూపలేదని, ఫలితంగా నేటికీ జిల్లాలోని పశ్చిమ ప్రాంతం కరువు కాటకాలతో, వలసలతో మరింత వెనుకబడి పోతున్నదని అన్నారు. ఈ గ్రామాలలోని ప్రజలు నిమ్జ్ కు కేటాయించిన భూముల్లో గతంలో సాగు చేసుకునే వారిని పశువులు గొర్రెల మేకలు మేపుకునే వారిని తెలిపారు. దానిని సాగుకు యోగ్యంగా మార్చి అర్హులైన పేదలకు పంపిణీ చేస్తే కనీసం ఆ కుటుంబాలైనా అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక కేంద్రాల్లో పరిశ్రమలైన పెట్టాలి లేదా ఆ భూములు సాగుకు యోగ్యంగా మార్చే పేదలకు పంపిణీ చేయాలని కోరుతూ సెప్టెంబర్ 24వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు దానికి ప్రజలు విరివిగా తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ బృందంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు, పామూరు మండల కార్యదర్శి కొమ్మాలపాటి మాల్యాద్రి, అధ్యక్షులు యాట వీరనారాయణ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# మంత్రివర్యులు ఆనంతో కలిసి కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న బైరెడ్డి, దారపనేని

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి మాజీ ఎఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి దేవదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి తో ఇంద్ర కీలాద్రి పై వెలసియున్న శ్రీ కనక దుర్గ అమ్మవారిని సోమవారం దర్శించుకున్నారు.అమ్మవారు దసరా నవరాత్రులు సందర్భముగా మొదటి రోజు బాల త్రిపురసుందరీ దేవి అవతారము లో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా బైరెడ్డి,దారపనేని మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయంగా,దుష్ట రాక్షసుడు అయిన మహిషాసురుడిని దుర్గ దేవి సంహరించిన విజయాన్ని విజయదశమి పండుగను జరుపుకుంటారని, దసరా నవరాత్రులు అని కూడా అంటారు అని తెలిపారు.ఈ దసరా నవరాత్రులు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయదశమి పండుగను జరుపుకుంటారు.మొదటి మూడు రోజులు పార్వతి దేవికి, తరువాత మూడు రోజులు లక్ష్మి దేవికి, తరువాత మూడు రోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు.పదవరోజు పార్వేట ఉంటూ దసరా పండుగ విజయదశమి నాడు జరుపుకోవడం జరుగుతుంది అని, నియోజకవర్గం లోని తెలుగు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తల కు,



ప్రజలందరికీ దసరా నవరాత్రులు ప్రారంభం శుభాకాంక్షలు బైరెడ్డి జయరామిరెడ్డి,దారపనేని చంద్రశేఖర్ తెలిపారు.



# శ్రీ సాయి హైస్కూల్ నందు ఘనంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

సిద్దవటం మండల రిపోర్టర్ జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్): స్థానిక శ్రీ సాయి హై స్కూల్ నందు ముందస్తు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ రేవతిదేవి మాట్లాడుతూ పిల్లలకు దసరా పండుగ విశిష్టత ను తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ దుర్గల అలంకారాలలో అమ్మవారి ప్రతిమలను ఏర్పాటు చేశారు. విద్యార్థినులు నవ దుర్గ ల వేషధారణలను ధరించి చూపరులను ఆకట్టుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకట సుబ్బయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమేరిటన్ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

సిద్ధగుట్ట మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ): సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీకి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో కడప నగరానికి చెందిన సమేరిటన్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలల్లోని అర్హులైన మూడు నిరుపేద కుటుంబాలకు ఒక నెల రోజులకు సరిపడ దాదాపు మూడు వేల రూపాయల విలువగల (బియ్యం, ఉప్పు,పప్పు, నూనె, కూరగాయలు) లాంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ముందుగా మాధవరం-1 గ్రామంలోని సగినాల చిన్నక్క 50 సంవత్సరాలు ఈమె పక్షవాతంతో మంచాన వుంటూ బ్రతుకు వెల్లబుచ్చుతూ సహాయం చేసే దాతల కోసం ఎదురు చూస్తుంది. మరొకరు రామక్రిష్ణాపురం గ్రామానికి చెందిన ఇప్పత్తి సుబ్బమ్మ వయస్సు 25సంవత్సరాలు ఈమె గత 20 సంవత్సరాలుగా మంచంలో వుంది తల్లిలేదు ఆమె తండ్రికి కళ్ళు కనిపించవు. మరొక వ్యక్తి ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు మల్లేష్ ఇతనికి అధిక షుగర్ వ్యాధి కారణంగా కాలు తొలగించారు అప్పటి నుండి చాలా ఇబ్బందుల పడుతూ జీవనం భారంగా కొనసాగిస్తున్నాడు ఈ మూడు కుటుంబాలకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేయడమే కాకుండా వారి పరిస్థితిని చూసి వారి మందులకు, ప్యాంపర్స్ కు కూడా ఒకటి రెండు రోజుల్లో సహాయం అందిస్తామని సమేరిటన్ చైర్మన్ భరత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మనఊరికోసం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ నిరుపేద



కుటుంబాలకు సహాయం అందించిన సమేరిటన్ సంస్థకు ధన్యవాదాలు చెపుతూ మరెన్నో సేవా కార్యక్రమాలు ఆ సంస్థ ఆద్వర్యంలో నిర్వహించాలని కొరారు. ఈ కార్యక్రమంలో మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ అవ్వారు రవిశంకర్, పుత్తా శ్రీనివాసులు, పుత్తా సుధీర్ రాయల్, సామల చెంగయ్య, జానపాటి సుబ్బరాయుడు, శామ్, టి.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహనాలు తనిఖీ చేసిన సీఐ బాబు

సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్): కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట తనిఖీ కేంద్రం సమీపాన సోమవారం సాయంత్రం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ, టీ బాబు సోమవారం మాట్లాడుతూ కడప ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డిఎస్పి



వెంకటేశ్వర్లు సూచనల మేరకు కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట ఫారెస్ట్ తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టగా ద్విచక్ర వాహదారుల పత్రాలు లేని పలు ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించి వాహనదారులకు పలు సూచనలను సలహాలు అందజేశారు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో సిద్ధవటం, ఒంటిమిట్ట పోలీసులు పాల్గొన్నారు.

# సుంకులమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల పూజలు.

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): దసరా శరన్నవరాత్రుల సందర్భంగా సుంకులమ్మ వీధిలో ఉన్న పురాతన సుంకులమ్మ దేవాలయంలో అమ్మవారికి విశేషాలంకారాలతో ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని దేవస్థాన కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ, గౌరవ అధ్యక్షులు గోపిశెట్టి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు న్యాయవాది గోపిశెట్టి ప్రసాద్,కార్యదర్శి చిమ్మా నాగన్న,గౌరవ సలహాదారు ఎంచెర్ల నరసింహారావు, కోశాధికారి పొన్నపాటి జగన్నాథం,బైగ్గారి ప్రసాద్,బైగ్గారి వెంకట మురళి కృష్ణ తెలియజేశారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దసరా పర్వదినాలలో భక్తులు గ్రామ దేవత గా



100 సంవత్సరాలకు పూర్వం వెలసిన సుంకుల పరమేశ్వరి అమ్మవారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతిరోజు అమ్మవారిని,గుడి ప్రాంగణంలో ఉన్న శివాలయం, సీతా రాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ఆంధ్ర ప్రదేశ్ మంత్రి లోకేష్ మమ్మల్ని ఆదుకోరా అని వేడుకుంటున్న పార్టీ కార్యకర్త...



బద్వేలు నియోజకవర్గం గోపవరం మండల రిపోర్టర్ నాగేంద్ర(శుభోదయం న్యూస్) :గోపవరం మండలం రాఘాయపేట గ్రామంలో నివసిస్తున్న మేరువ మోస కిడ్నీ మరియు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. గత 40 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని ఉన్నాను ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు అతని ఆదుకోవాలని పార్టీ అధిష్టాన్ని వేడుకుంటున్నారు.

# పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా గర్భవతులకు శ్రీమంతాలు

సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ): పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటం బీసీ బాలుర వసతి గృహం ప్రాంగణంలో సోమవారం గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీవాణి మాట్లాడుతూ సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించే



పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా గర్భం దాల్చిన గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సలహాలు సూచించి ఇద్దరు గర్భవతులకు శ్రీమంత కార్యక్రమం ఆరు నెలలు నిండిన బిడ్డకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించామని అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రిపాలు తాపితే బిడ్డ ఆరోగ్యవంతులుగా ఉంటారని గర్భవతులు పోషక ఆహారం తీసుకుంటే పూర్తిగా ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో పి కొత్తపల్లి వైద్యాధికారి డాక్టర్ రంగ లక్ష్మి ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి అంగన్వాడి కార్యకర్తల వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# దసరా పండుగ మొదటిరోజు రాజ రాజేశ్వరి అలంకారంలో అమ్మవారు....

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్ ):బ్రహ్మంగారిమఠం మండల కేంద్రమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి శాల లో సోమవారం శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా నూతన అధ్యక్షుడి అయ్యపు వెంకట సురేష్ బాబు





ధర్మపత్ని సౌమ్య దీప్తి ఇంటికి మాజీ అధ్యక్షుడు బన్నూరు కృష్ణమూర్తి, మరియు మహిళలు,ఆర్య వైశ్యులు సంఘం సభ్యులు వెళ్లి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు, అమ్మవారిశాల నుంచి మఠం పురు వీధుల గుండా అధ్యక్షుడు మరియు మహిళలు కలిశాలతో బ్రహ్మం గారి ఆలయం, ఈశ్వరిదేవి అయలం కు వెళ్లి మరల అమ్మవారిశాల కుచేరుకున్నారు, దసరా ఉత్సవాలలో ఎం పి పి వీరనారాయణ రెడ్డి, టీడీపీ ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు యాదాళ్ల వెంకటసుబ్బయ్య,కార్యదర్శి సుం కు సురేష్ బాబు, దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, ముచ్చర్ల శేషయ్య, మహిళ మండలి అధ్యక్షురాలు పబ్బతి లక్ష్మీదేవి, యాదాల్ల సురేంద్ర, సుంకు నాగేశ్వర రావు, పబ్బతి నాగేశ్వరరావు, ముచ్చర్ల రాధ కృష్ణ, సత్య నారాయణ,మాక%శీ% సుధాకర్, దుగ్గిశెట్టి గుర్రయ్య, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రులు ప్రారంభం

## - భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు

కారంపూడి మండల జర్నలిస్టు ఆర్కే (శుభోదయం న్యూస్): దేవి శరన్నవరాత్రులు మహోత్సవాలు మండలంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి వీర్ల అంకాలమ్మ తల్లి దేవాలయంలో వాసవి కనకా పరమేశ్వరి దేవాలయంలో కష్టాల గడ్డలో ఉన్న మెయిన్ బజార్లో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా అమ్మవారిని ఏర్పాటు చేశారు దేవాలయ వీధులలో ఉన్న చెన్నకేశవ స్వామి దేవాలయం శిరిడి సాయి మందిరంలో ఆర్యవైశ్య వీధిలో ఉన్న సత్యసాయి మందిరం శుద్ధ గుంతల్లో ఉన్న కనకదుర్గ అమ్మవారు దేవాలయం దేవాలయాల్లో అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది దేవాలయాలు విద్యుత్ కాంతులతో



ఆడిపోయాయి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తాళ్లూరులో స్వస్త నారి శష క్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్



బిట్రగుంట, (శుభోదయం న్యూస్): బోగోలు మండలం పరిధిలోని తాళ్ళూరులో సోమవారం వైద్య ఆరోగ్య శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగాస్వస్త్ నారీ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలోభాగంగా 115మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతోపాటు . గర్భవతులు,బాలింతలకు పౌష్టికాహారం అందజేయడం జరిగింది. నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులకి సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి రక్తదానం, అవయవ దానం గురించి అవగాహన కల్పించడం జరిగింది.పై కార్యక్రమంలో నాగులవరం వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ లక్కాకుల.మాధవరావు, ఇండ్ల.శ్రీనివాసులు, పులి. సుబ్బారావు, జయరామయ్య, కోవూరు పల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ,ఐ.సి.డి.యస్ సూపర్వైజర్ పి. సుప్రజ , ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది మరియుగ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పట్టణంలో పడకేసిన పారిశుధ్యం

**కమిషనర్ గారు.. పట్టించుకోండి : సిపిఎం నాయకులు**

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 23 (శుభోదయం న్యూస్): పట్టణములో ఎక్కడపడితే అక్కడ పారిశుధ్యం లోపించిందని చెత్తాచెదారం రోడ్లమీద పడుతున్న పట్టించుకునే నాధుడు లేదని ఆరోపిస్తూ సిపిఎం నాయకులు సోమవారం మున్సిపల్ కమిషనర్ కు ఓనీతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో పారిశుధ్య లోపం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యాలకు గురిఅవుతు న్నారు పట్టణంలో ఏ రొడ్డు చుసిన చెత్త, చెదరంతో ఉంటుంది. దీనివలన దోమల బెడద ఎక్కువ అయ్యింది ప్రజలు అసుపత్రుల చుట్టు తిరుగుతున్నారు అలాగే వీది కుక్కలు, పందులు, అవులు నిరంతరం రోడ్లపైన సంచరిస్తు ప్రజలను, చిన్నపిల్లలను, కరవడం జరుగుతుంది ఈ మూగజీవాలు రోడ్లపైన సంచరిస్తూ ఉండడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున మున్సిపల్ అధికారులు, సిబ్బంది వెంటనే పట్టణంలో పారిశుధ్య సమస్యను పరిష్కరించాలి, దోమలు, కుక్కులు, ఆవులు, పందుల బెడదనుండి, ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని, దోమల పొగ, పిచికారిమందు కొట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పట్టణ ప్రజలందరిని కలుపుకొని మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కసాపురం రమేష్, సురేంద్ర, రంగమ్మ పట్టణ కమిటీ సభ్యులు షాష, తిమ్మప్ప,శివమ్మ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ప్రారంభమైన దసరా వేడుకలు

## -ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు....

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శు భోదయం న్యూస్):బద్వేల్ పట్టణంలో దసరా ఉత్సవాలలో భాగంగా సోమవారం బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో వైభవంగా ప్రారంభమయ్యాయి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు,గౌరవ అధ్యక్షులు కనుమర్లపుటి రామచంద్ర వరప్రసాద్, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజరావు, జాయింట్ సెక్రెటరీ సగల గోవిందస్వామి, ఉపాధ్యక్షుడు మాలపాటి వెంకటేశ్వరరావు జుటూరు నాగరాజు, యాదాళ్ళ కృష్ణమూర్తి, చలపాటి రవికుమార్, చాటకొండ సత్యనారాయణ ప్రసాద్, దరిశ సుబ్బరాజ, జాయింట్ సెక్రెటరీ లు చిన్ని నరసింహ దిండుకుర్తి సుబ్బరాయుడు, బెస్త మల్ల సునీల్ కుమార్, సగల రాధాకృష్ణమూర్తి, గుబ్బ వెంకటేశ్వర్లు, కొప్పరపు శ్రీనివాసులు, కోలపర్తి వెంకట సుబ్బారావు, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య మరియు కమిటీ సభ్యులు తో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల విశేష పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో వాసవి మాత అమ్మవారిని తెల్లవారు జామ నుండే దర్శించుకుని తమ భక్తినీ చాటుకున్నారు.అనంతరం మహాలక్ష్మి దేవి ఆలయం నుంచి 102 కలశాలతో పవిత్ర గంగా నది జలాన్ని ఆర్యవైశ్య మహిళలు పలు సాంస్కృతిక తిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ గ్రామోత్సవంగా అమ్మవారి శాలకు చేరుకున్నారు.అమ్మవారు కలిశాలు వెంట కోలాటం తో పాటు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి అమ్మవారు కలశాలకు అడుగడుగున మంచినీరు వారు పోసి తమ భక్తి ని చాటుకున్నారు.అలాగే పగలు ఉభయ దాతలుగా కోటా సుబ్బారావు, వారి ధర్మ పతి విజయలక్ష్మి, కోట వెంకట సుమన్ ధర్మపత్ని సరస్వతి వీరి కుమారుడు కోట వెంకట క్రియాన్, కోట వెంకట నిహార, రాత్రి ఉభయ దాతలు పిండి సుబ్బరాయుడు ఏకైక మనవడు లక్ష్మీ హ్రుసి కేశవ గుప్తా, పెద్ద శెట్టి వీరి ధర్మపతి నలిని భారతి వీరి కుమార్ లక్ష్మీ గీత సహస్ర కుమారుడు లక్ష్మీ వెంకట శ్రీకర్ గుప్తా, పిండి చిన్న లక్ష్మయ్య వీరి ధర్మపత్తి విజయలక్ష్మి దేవి కుటుంబ సభ్యులకు అమ్మవారు సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు తెల్లవారుజాము నుండి వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి హెూమం లక్ష్మి కుబేర హెూమం రుద్ర హెూమం లో సముద్రాల లక్ష్మీనరసింహారావు వీరి ధర్మపత్తి లక్ష్మీతాయి వీరి కుమారులు రాజ్ కుమార్ చైతన్య కుమార్





పాల్గొన్నారు.అలాగే రాత్రి విశ్వమాత కన్యకా పరమేశ్వరి దేవి నిజ స్వరూప అలంకారంతో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు.అక్కడికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవత లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, ఆ.పో.పా పాలకవర్గం అధ్యక్షులు నూకల రెడ్డయ్య, మహిళ విభాగ్ ప్రెసిడెంట్ సుధారాణి, తోపాటు కమిటీ సభ్యులు ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల దొంగ గద్దెదిగు సంతకాల సేకరించిన కాంగ్రెస్ నాయకులు

గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 23 (శుభోదయం న్యూస్) :
ఓట్ల దొంగ గద్దె దిగు అంటూ పట్టణ కాంగ్రెస్ నాయకులు సోమవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు దీంతోపాటు మున్సిపల్ కార్యాలయం వద్ద సంతకాల సేకరణ నిర్వహించారు సందర్భంగా కాంగ్రెస్ నాయకులుమాట్లాడుతూరాహుల్ గాంధీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు షర్మిలా ఆదేశాల మేరకు గుంతకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణము అధ్యక్షులు తగరం రామాంజనేయులు అధ్యక్షతన ఓట్ చోరీ గద్దె చోరీ అనే నినాదంతో గుంతకల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి మున్సిపల్ ఆఫీస్ ముందు సంతకాల సేకరణ వేదిక దగ్గరకు



ర్యాలీగా పోయి అక్కడ గుంతకల్ పట్టణ ప్రజలు చాలా ప్రజలు చాలా సహకరించడం జరిగింది గుంతకల్ సమన్వయకర్త ప్రభాకర్ మాట్లాడుతూ మోడీ చేస్తున్నటువంటి మోసాలను ప్రజలకు తెలియజేస్తూ గత మూడు పర్యాయాలు కూడా నరేంద్ర మోడీ మోసంతోనే గద్దెనెక్కడం జరిగింది ఈ నరేంద్ర మోడీకి మోసం చేయడమే తప్ప ప్రజలకు మంచి చేయడం జరగదు గత పది సంవత్సరాల నుంచి కూడా జిఎస్టి 18 28% బాది సుమారు 55 లక్షల కోట్ల రూపాయలు ప్రజల సొమ్మును దోచుకొని ఇప్పుడు తగదనమ్మ అంటూ ఐదు శాతం 12 శాతం నేను పెట్టాను జిఎస్టి ప్రజలకు ఎంతో సహాయం చేస్తున్న నేను అని చెప్పేసి మాయమాటలు చెప్పడం ప్రజలందరూ కూడా గమనిస్తున్నారు రాబోయే రోజుల్లో ఈ మోడీకి గుణపాఠం చెప్పి గద్య దించడం ఖాయమని చెప్పేసి ప్రభాకర్ మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ మాజీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ బాషా స్టేట్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ యూసఫ్ ఖాన్ జిల్లా జనరల్ సెక్రెటరీ పోలికి రామచంద్ర పట్టణ ఉపాధ్యక్షులు %దీ% పుల్లన్న మైనార్టీ నాయకులు రహంతుల్లా మండల అధ్యక్షులు విజయమోహన్ రెడ్డి కిసాన్ సెల్ తిమ్మారెడ్డి ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షులు %ణ%రవికుమార్ గుమ్మనూర్ ఓబులేసు మస్తానప్ప తయిదాసు మల్లేష్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సువర్ణ గుంతకల్లు పట్టణ మహిళా అధ్యక్షురాలు దీప్తి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి ప్రజల ద్వారా సంతకాలు సేకరించడం జరిగింది. ఈ సంతకాల సేకరణలో ప్రజలు నుండి విశేష స్పందన వచ్చింది

# పల్నాటి ఉత్సవాలు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తాం

## -మాచర్ల సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

కారంపూడి మండల జర్నలిస్ట్ ఆర్కే (శుభోదయం న్యూస్): ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన కారంపూడి పల్నాటి వీరుల తిరునాళ్ళ ను ప్రభుత్వమే నిర్వహిస్తుందని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్ లు అన్నారు. సోమవారం ఆర్ అండ్ బీ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తిరునాళ్ళ నిధులను దుర్వినియోగం చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంవత్సరం తిరునాళ్ళను ఘనంగా నిర్వహించి రాష్ట్రం నలుమూలల నుంచి మంత్రులను,శాసనసభ్యులను, పార్లమెంట్ సభ్యులను తీసుకువచ్చి పల్నాటి వీరుల చరిత్రను రాష్ట్ర వ్యాప్తంగా చాటి చెప్పిన ఘనత మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డికే దక్కింది అని వారు అన్నారు. మరో రెండు నెలల్లో జరగనున్న వీరుల తిరునాళ్ళకు సంబంధించి ఏర్పాట్ల పై త్వరలోనే మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ,అధికారులు, ప్రజలు, నేతలు, నిర్వాహకులతో సమావేశం నిర్వహించనున్నారని వారు తెలిపారు. వీరుల గుడిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేయించి పనులు చేపడతారని వారు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే వీరాచారవంతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి తిరునాళ్ళను ఘనంగా నిర్వహించాలని జూలకంటి బ్రహ్మానందరెడ్డి చర్యలు తీసుకుంటున్నారు అని వారు అన్నారు. భక్తులకు అవసరమైన షెడ్లు,బాత్రూమ్ ల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశారని వారు తెలిపారు. వీరుల తిరునాళ్ళ చరిత్రను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర



ప్రభుత్వం తరపున తిరునాళ్ళ వేడుకలు జరిపేలా కృషి చేసిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, కారంపూడి మండల ప్రజానీకం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్లులు బొమ్మిన శేషగిరి, సొసైటీ అధ్యక్షుడు నాగారపు రామకృష్ణ, టీడీపీ నేతలు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, బాలు నాయక్, నాగులు నాయక్, పలిశెట్టి రాఘవ , గుర్రపుసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల ఆరోగ్య బాధ్యత తల్లిదండ్రులదే తాసిల్దార్ రమాదేవి




గుంతకల్లు ప్రతినిధి – పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 23 (శు భోదయం న్యూస్): చిన్నపిల్లల ఆరోగ్య బాధ్యత తల్లిదండ్రు లు తీసుకోవాలని విడపనకల్లు ఇన్చార్జి తాసిల్దార్ రమాదేవి పేర్కొన్నారు సోమవారం రాష్ట్రీయ పోషణ మాసం పురస్కరించుకొని అంగన్వాడి టీచర్లఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ఒక కార్యక్రమం జరిగింది సందర్భంగా ఇన్చార్జి తాసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ పసిపిల్లలను అనారోగ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు ముఖ్యంగా చెత్తాచెదారాలు ఉన్నచోట పిల్లలను పంపించకూడదన్నారు విద్యుత్ స్తంభాలు నీటి గుంతలు వాటి వద్ద కూడా పిల్లలను పంపించకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పుష్ప విజయ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం

కారంపూడి మండల జర్నలిస్ట్ ఆర్కే (శుభోదయం న్యూస్) :
చింతపల్లి గ్రామంలో సోమవారం కారంపూడి మండలం గాదెవారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ నందు స్వస్థనారీ స్వశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ వైద్య శిబిరంలో 122 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని వైద్యులు ఎం విజయ నాయక్, లక్ష్మారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో మహిళలకు రక్తపోటు, మధుమేహం, ఈ యన్



టి, దంత పరీక్షలు, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, వ్యాధి నిరోధక టీకాల సేవలు, గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సంబంధిత పరీక్షలు, రక్తహీనత స్థాయి పరీక్షలు, టిబి పరీక్షలు, మొదలుకొని పరీక్షలు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చక్కెర మరియు వంట నూనెను 10% తగ్గించడం ద్వారా ఊబకాయం తగ్గించటం, సంపూర్ణ పోషకాహారం తీసుకోవాలని రుతుక్రమ పరి శుభ్రత మరియు ప్రాంతీయ ఆహారాన్ని ప్రోత్సహించాలని మొదలగు ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు స్వస్థత అంశాల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఉన్నం మాధవి, గ్రామ ప్రజలు పంగులూరి అన్నయ్య, ఉన్నాం లక్ష్మీనారాయణ, ఉన్నం మల్లికార్జునరావు, ఉన్నం సాంబయ్య, ఆరోగ్య సిబ్బంది హెల్త్ ఆఫీసర్ రసూల్,శ్రీనివాసరావు, పి హెచ్ ఎన్ విజయలక్ష్మి, ఎం ల్ ఎహ్ పి సాగర్, రాము, రాని, సూపర్వైజర్ అంకమ్మరావు, రామ్మోహన్,ఆశలు రమాదేవి, పరిశుద్ధం, జయకుమారి, జ్యోతి, ఎస్కే సల్మా, కోటేశ్వరరమ్మ, శాంతిబాయి, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.




# భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన జన్మదిన దినోత్సవ వేడుకలు...

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):ప్రపంచ నేత, మన ప్రియతమ ప్రధానమంత్రి గౌ౹౹ఎ శ్రీ నరేంద్ర మోడి గారి 75వ జన్మ దినోత్సవం పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నా సేవ పక్షోత్సవాలలో భాగంగా బద్వేల్ బీజేపీ కార్యాలయం లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి , జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు మరియు బిజెపి నాయకులు కందుల మురళీమోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.
అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయుడు,బిజేవైఎం డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ అశోక్ కుమార్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు రామసుబ్బారెడ్డి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాకర్ల రవిచంద్ర రెడ్డి , బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి కో కన్వీనర్ పందరి బద్వేల్ పట్టణ అధ్యక్షులు ధర్మసేట్టి వెంకటసుబ్బయ్య గారు ,రూరల్ మండల అధ్యక్షులు నాగిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి గారు ,పవన్ అట్లూరు మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి పోరుమామిళ్ల మండల అధ్యక్షులు నాగేంద్ర , సీనియర్ నాయకులు,సుధాకర్ రెడ్డి గారు ప్రసాద్ , వెంకటేశ్వర్ రెడ్డి గారు,రమణాచారి, రామయ్య ,వీరలక్ష్మి, తిరుపతి రెడ్డి గురు శేఖర్ , తిరుపాల్ బొమ్మన రామసుబ్బయ్య నాగేంద్ర ,వెంకటేష్ ,బాల కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి ,విష్ణు రెడ్డి, సుభాన్, బాబు దినేష్, ఇర్ఫాన్ ,శేఖర్, నరసింహ ,రాయుడు ,దేవి వరప్రసాద్ ,లోకేష్ ,బన్నీ, గొడుగు నూరు కృష్ణ ,మధు సూదన్ రెడ్డి ,శివ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయమైన మాధవయ్యపాలెం డి.వడ్డిపల్లి రోడ్డు

## -పట్టించుకోని అధికారులు

వెంకటగిరి, నియోజకవర్గ%శీ% ఇంచార్జ్ – విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలంలోని పలు రోడ్లు గోతులమయంగా ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాలకు వెళ్లాలంటే ప్రజలు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. మండలం లోని మాధవాయపాలెం, డి వడ్డిపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు గోతుల మయంగా తయారయ్యి నరకానికి నకల్లు గా మారాయి. రాపూరు వెంకటగిరి జాతీయ రహదారి నుండి మాధవయ్య పాలెం, దేవులపల్లి, డి వడ్డిపల్లి వరకు సుమారు 7 కిలోమీటర్లు ఈ రోడ్లలో ప్రయాణం అంటే ఎప్పుడు ఎలాంటి ప్రమాదం చోటుచేసుకుంటుందో అన్న భయం ప్రజల్లో



తేలేత్తుతుంది. రోడ్డు గోతుల తో ఉండడంతో చిన్నపాటి చినుకులు రాలిన గోతుల్లో నీళ్లు చేరి గోతులు కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో ఆయా గ్రామాల ప్రజల అవస్థలు వర్ణణాతీతం. ఏళ్ల తరబడి ప్రజలు అవస్థలు పడుతున్నా అటు నాయకులు, ఇటు అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. అదేవిధంగా వికె వైసముద్రం, పాతనాలపాడు మాదిగ పల్లి ప్రజలుకు రోడ్డు లేక ఎన్నో ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్లపై ఉన్న గోతులను పూడ్చి అవస్థలు తప్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## మొదటిరోజు పట్టు వస్త్రాలు సమర్పించిన పోతిరెడ్డి కుటుంబ సభ్యులు

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఈరోజు దసరా నవరాత్రుల పండుగ సందర్భంగా పోరుమామిళ్లలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల మొదటి రోజు పూజ .దేవాలయం నిర్మించినప్పటినుండి దేవాలయ కమిటీ వారు బ్యాండు మేళాలతో వచ్చి. పోతిరెడ్డి శ్రీమతి కృష్ణమ్మ . మాజీ ఏపీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్పర్సన్. ఇంటి నుండి పూజా సామాగ్రితో మేళ తాళాలతో కృష్ణమ్మ కుటుంబ సభ్యులు.



దేవాలయ కమిటీ వారు తో కలిసి ఆమె ఇంటి నుండి. కుమారుడు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ పంచాయతీరాజ్ %ఒ% రూరల్ డెవలప్మెంట్ ఏపీ. తమ్ముడు దేశాయ్ డాక్టర్ మార్కా రెడ్డి %ఒ% దేశాయ్ శారదమ్మ ఎక్స్ జెడ్పిటిసి. దేశాయ్ చైతన్య రెడ్డి %ఒ% సీత. భయపరెడ్డి.మనవళ్ళ. మనవరాలు.ముని మనవాళ్లుతో. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఆ తర్వాత ఆలయ కమిటీ వారు. అధ్యక్షులు చాటుకుంటూ సుబ్రహ్మణ్యం శ్రేష్టి( రత్న). ఉపాధ్యక్షులు విశ్వనాథు ల వెంకటేశ్వర్లు. పిచ్చయ్య. విశ్వనాథుల జనార్ధన శ్రేష్టి. సెక్రటరీ. పొట్టి వెంకటేశ్వర్లు ట్రెజరర్. మరియు కమిటీ సభ్యులు.దేశాయ్ డాక్టర్ మార్కా రెడ్డి %ఒ% శారదమ్మ. మరియు. పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారికి సన్మానం చేయడం. జరిగింది

# వైయస్సార్సీపి పార్టీ జిల్లా బీసీ విభాగ కమిటీ సభ్యునిగా కొల్లపూడి వేణుగోపాల్

వెంకటగిరి, నియోజకవర్గ%శీ% ఇంచార్జ్ – విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా, డక్కిలి మండలం డక్కిలి గ్రామ పంచాయతీ చెందిన వైయస్సార్సీపి సీనియర్ నాయకులు కొల్లపూడి వేణుగోపాల్ ను జిల్లా బీసీ విభాగ కమిటీ సభ్యుని గా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా కొల్లపూడి వేణుగోపాల్ మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అలాగే మా ప్రియతమ నాయకులు వేంకటగిరి నియోజకవర్గం వైయస్సార్సీపి ఇన్చార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో డక్కిలి మండల నాయకులు సలహాలతో నన్ను డక్కిలి మండల వైఎస్సార్సీపీ జిల్లా బీసీ విభాగ సభ్యునిగా



ఎన్నుకొన్నందుకు పేరు పేరునా అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తూన్నారు. పార్టీ నాపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు

# బంతి తోటలు పండిస్తున్న రైతులను ఆదుకోవాలి

### -భారీ వర్షాల వల్ల నష్టపోయిన బంతి తోటలు



సంగెం, (శుభోదయం న్యూస్): మండలంలోని గవిచర్ల గ్రామంలో సుమారు 15 మంది రైతులు గత పది సంవత్సరాల నుండి వినాయక చవితి నుండి మొదలుకొని ఉగాది చివరి వరకు ప్రతి పండుగకు బంతిపూల తోటలను పండిస్తూ పండగలకు బంతిపూలను అమ్ముకొని బ్రతుకునెల్లతీసేవారు. కానీ ఈ సంవత్సరం భారీ వర్షాల వల్ల చెట్లు నాటిననుండి పూత పూసే వరకు విపరీతమైన వర్షాలు పడి చెట్లు పెరగక పూలలో దిగుబడి రాక భారీ వర్షాల వల్ల బంతిపూల తోటలన్నీ పూర్తిగా నిలబడిపోయినాయి ప్రతి ఒక్క రైతుకు ఒక ఎకరాకు 40,000 పెట్టుబడి పెట్టి ఈ భారీ వర్షాల వల్ల బంతిపూలు సాగు చేస్తున్న మా రైతులందరికీ ఒక ఎకరాకు 40 వేల చొప్పున నష్టపరిహారం అందించి బంతి పువ్వు సాగు చేస్తున్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తోటలు సాగు చేస్తున్న రైతులలో మంద స్వామి పెంతల రవి వక్కల రాజు పెద్దపెల్లి బిక్షపతి పెద్దపల్లి స్వామి మొక్కల చిరంజీవి కూడా రవీందర్ కుశ శ్రీనివాసు జి రవీందర్ తదితరులు ఉన్నారు.

# పేద ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరం

### -వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్





తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, శుభోదయం న్యూస్, సెప్టెంబర్ 22: పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా, ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించామని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం ఉమెన్ చండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, పుష్పగిరి ఉచిత కంటి వైద్య నిపుణుల సహకారంతో ఈ యొక్క మెగా హెల్త్ క్యాంపును ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హస్మంత్ పెట్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.... సుమారుగా 668 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారని, 150 మందికి పైగా కంటి సమస్య ఉన్న వారికి, ఉచిత కంటి ఆపరేషన్ ను చేస్తామని తెలిపారు. ఈనెల 26న ఎంఎంఆర్ గార్డెన్ లో కంటి అద్దాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ చండి ఫౌండేషన్ నిర్వాహకులు మహేందర్ యాదవ్, ప్రవీణ్, కేరళ బాబన్న, డాక్టర్స్ ప్రదీప్, ప్రవీణ్, వేణు, వరుణ్, హస్మంత్ పెట్ట యూపీహెచ్ఎస్సి సిబ్బంది మైనారిటీ కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్ భాయ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నర్సింగరావు, మన్నే ఉదయ్ యాదవ్, రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ భాయ్, ప్రధాన కార్యదర్శి మేకల హరినాథ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, మహిళా అధ్యక్షురాలు లలిత, దుర్గా, సంతోషి, పిట్ల రాజు, కుమ్మరి బాలరాజు, రాజు గౌడ్, మోహన్, గణేష్ చారి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దిపేటలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ : రైతుల జీవితాల్లో నూతన అధ్యాయం..



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ట్రయల్ రన్ విజయవంతం సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, సందర్శించారు..



హరీష్ రావు మాట్లాడుతూ: “ఈ ఫ్యాక్టరీ ఒక పరిశ్రమ మాత్రమే కాదు, వేలాది రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకువచ్చే భావోద్వేగం.కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి, సీతారామ, దిండి వంటి ప్రాజెక్టుల వల్ల భూగర్భ జలాలు పెరిగి, ఎప్పుడో కరువు ముద్రపడ్డ ఈ నేల పామ్ ఆయిల్ సాగుకు అనుకూలమైంది.2018లో గాలిలో తేమశాతం తక్కువని చెబుతూ కేంద్రం అనుమతించని ఈ ప్రాంతం, 2021లో సాగుకు అనువుగా మారింది 2022లో మొదటి మొక్క నాటినప్పటి నుండి ఒక్కో రైతుని గుర్తించి, ఒక్కో ఎకరంలో సాగు పెట్టించాం.
ఈ ఫ్యాక్టరీలో 100 టన్నుల గెలలకు 20 టన్నుల ఆయిల్ లభించడం రైతులకు అదనపు లాభం అందిస్తుంది.గోద్రెజ్, నవభారత్, పతంజలి వంటి కంపెనీలు ఈ టెక్నాలజీని చూసి ఆశ్చర్యపోతున్నాయి.”“విత్తనం నాటింది బీఆర్ఎస్, కానీ పండ్లు తినటానికి కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఈ ఫ్యాక్టరీ కోసం చెమట చిందించినది ప్రజలకు తెలుసు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తే ప్రతి జిల్లాకు పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తారు.”
రైతులు లాభదాయకమైన పామ్ ఆయిల్ పంటను విస్తృతంగా సాగు చేయాలని హరీష్ రావు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, దువ్వల మల్లయ్య, వేముల వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ నంగునూరు మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, పిఏసిఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్ ,ఎల్లంకి మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కలశ యాత్రలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

### -దుర్గామాతకు ప్రత్యేక పూజలు

బొల్లారం, (శుభోదయం న్యూస్): బొల్లారం మున్సిపల్ పరిధిలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్తరాది రాష్ట్రానికి చెందిన ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే కలశ యాత్రను సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఉత్తరాదికి చెందిన మహిళలు కలశాలను తలపై ధరించి మున్సిపల్ వీధులలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక దుర్గామాత ఆలయంలో అమ్మవారిని పవిత్ర జలాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తరాది ప్రజల ఆచార సాంప్రదాయాలను ప్రతి ఏటా కొనసాగిస్తూ సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తున్నట్లు తెలిపారు. శక్తి స్వరూపిణి దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కలశ యాత్రలో పాల్గొన్న మహిళలకు శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు దీననాథ్, రాజారామ్, శ్రీమన్నారాయణ,జె.జె సింగ్,విజయ్, కార్మిక నాయకులు లఖన్, ఉద్యానంద్, తివారి, హరేరామ్ యాదవ్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# బిచ్కుంద లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



జుక్కల్, ఆర్ సి ప్రతినిధి – సయ్యద్ అతిక్ ,సెప్టెంబర్ 22 (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో సోమవారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులతో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరు గుతాయని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలి చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం

### -బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, శుభోదయం న్యూస్, సెప్టెంబర్ 22: నియోజకవర్గంలోని కాలనీ బస్తీల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్ అన్నారు. సోమవారం నాడు కారా?నా లోని సూర్య హౌసింగ్ సొసైటీ, నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ ను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ సమస్యలను వివరించే వినతి పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ... మీరు ప్రస్తావించిన భూగర్భ డ్రైనేజీ మరియు రోడ్డు నిర్మాణ పనులను రాబోయే బోర్డు సమావేశంలో మంజూరు చేయించి, తొందరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటాను. ఇక భవిష్యత్తులో కాలనీ మిగతా అభివృద్ధి కార్యక్రమాలను విడతల వారీగా చేపడతాము. అవసరమైతే స్థానిక పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ సహకారం తీసుకుని నిధుల కేటాయింపుకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఉపేందర్, కార్యదర్శి విజయ్ కుమార్, సోమయాజులు, హెమంత్ రావు, రుషికేష్, గౌతం జైన్, మునిందర్, విశ్వేశ్వరరెడ్డి, సందీప్ ఆగ్రవాల్, అజయ్ జైన్, బిజెపి నాయకులు రవీందర్ రెడ్డి, బాణాల శ్రీనివాస్ రెడ్డి, 6వ వార్డు అధ్యక్షుడు ప్రతిక్ జైన్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఆధ్వర్యంలో ఖాసింబి అంత్యక్రియలు.....



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్ ): ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో గత పది రోజులుగా నరకం అనుభవించిన కడప జిల్లా రవీంద్ర నగర్ కు చెందిన కాసింబిని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఆమెకు మానవత్వంతో చిన్నపాటి సేవలు అందించారు. ఆమె కు ఆయాస కూడా ఎక్కువగా ఉండేది అది చూసి నేను మిమ్మల్ని ఆసుపత్రికి తీసుకెళ్లి సేవలందిస్తాను అని చెప్పినా కూడా నేను నడవలేను నా కాలు అంతా నొప్పి ఎక్కువ ఉంది నన్ను ఇక్కడే చనిపోనివ్వండి అని ప్రాదేపడింది అవ్వ అనారోగ్యంతో ఇబ్బంది పడుతుందనే ఆలోచన తో ఆశ్రమానికి ఉదయం తీసుకెళ్దామని దాతల సహాయంకోసం ఎదురుచూశాను. తెల్లారి అవ్వను అనాధాశ్రమంలో చేర్పించాలనే సంకల్పంతో . తెల్లారి అవ్వను పలకరిస్తే పలకడం లేదు ఏమి అయ్యింది అని చూస్తే ఆ అవ్వ ఆదివారం తెల్లవారుజామున చనిపోయిందని చుట్టుపక్కల ప్రజలు తెలిపారు పది రోజులుగా మధ్య మధ్యలో కురుస్తున్నటువంటి వానలకు తడుస్తూ విపరీతంగా ఎండలు కాయడంతో ఎండకు ఎండుతూ అలపరిస్తూ అలమటించింది అవ్వ ఆదివారం మధ్యాహ్నం ముస్లిం సోదరులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఖాసింబి శవాన్ని అప్పజెప్పారు. ముస్లిం సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు గిద్దలూరు పట్టణ ప్రజలు మిత్రులు అభిమానులు చాలామంది బి యస్ నారాయణరెడ్డి ని అభినందించారు అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించాలంటే చాలా ధైర్యం ఉండాలన్నారు గిద్దలూరులో ఇంత గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు మానవత సభ్యులు ముస్లిం సోదరులు పలు రకాల ఆధ్యాత్మిక సంస్థలు స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు కొనియాడారు ఈ కార్యక్రమంలో సూర్య విలేకరి నెమలిగుండం తిరుమల టింబర్ డిపో షబ్బీర్ రక్షణ శాఖ వారు ముస్లిం సోదరులు చుట్టుపక్కల అంగళ్ళవారు ప్రజలు పాల్గొన్నారు

# ఫ్రెండ్లీ కేఫ్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.



నంద్యాల రిపోర్టర్ /మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల స్థానిక మున్సిపల్ ఆఫీస్ దగ్గర పద్మావతి నగర్ రోడ్డులో నూతనంగా లోకేష్ కుమార్ , నాగలక్ష్మి , వేముల వెంకటేశ్వర్లు ఏర్పాటుచేసిన ఫ్రెండ్లీ కేఫ్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మరియు వందల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని , యువత యొక్క స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధి తోడ్పడుతుందన్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం యువత స్వయం ఉపాధికై రుణాల అందిస్తున్న విషయం కూడా గుర్తు చేశారు . అనంతరం ఫ్రెండ్లీ కేఫ్ నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో 35వ వార్డు టిడిపి ఇంచార్జ్ నూర్ భాషా , సర్దార్ , మార్కెట్ డైరెక్టర్ స్వామి నాయక్ , అడ్వకేట్ పిడి బాబు , మాజీ కౌన్సిలర్ కృపాకర్ , నవాజ్ , కాజా , చాంద్ రెబల్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం -టిడిపి మండల అధ్యక్షుడు గోళ్ళ



కారంపూడి మండల జర్నలిస్టు ఆర్కే (శుభోదయం న్యూస్): గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్ అన్నారు.సోమవారం మండలం లోని ఇనుపరాజుపల్లి గ్రామంలో సైడ్ డ్రెయిన్ ల నిర్మాణ పనులను సురేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీలను నిర్లక్ష్యం చేసి పారిశుధ్య పనులు కూడా చేయకుండా గ్రామాల అభివృద్ధి కుంటుపడేలా చేసింది అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణం డ్రైనేజ్ లను శుభ్రపరిచి అంటువ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# పిడుగుపాటుతో పాడి ఆవు మృతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్): చిన్నకోడూర్ మండలంలో సోమవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. గంగాపూర్లో రైతు పిరెల్లి ఐలయ్య పాడి ఆవు పిడుగు పాటుతో మృతి చెందింది. దీంతో రైతు కన్నీరుమున్నీరయ్యారు. రూ.80 వేల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు. తమను ఆదుకోవాలని రైతు కోరారు.

## ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా : మంగ రాజేశ్వర్ రెడ్డి



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, శుభోదయం న్యూస్: చిన్నకోడూరు మండల ప్రజలకు ఏ ఆపద వచ్చిన తనను సంప్రదించవచ్చని, ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిన్నకోడూరులో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురిని కలిశారు. మొదట బబ్బూరి రాజేశ్ కవల పిల్లలు పుట్టగా వారిని ఆశీర్వదించారు. గుడిసె సుశీల్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అదే విధంగా తోట ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించారు. అంతకుముందు ఎల్లమ్మ తల్లి ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు రాజేశ్వర్ రెడ్డి ని సన్మానించారు. మర్రి చెట్టు యూత్ సభ్యులు కూడా ఆయన్ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చిన్నకోడూరు ప్రజల ఆప్యాయత మరువులేనిదని, మండల ప్రజల కు తన వంతు సేవ చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. అందరూ బాగుండాలని ఎల్లమ్మ తల్లిని ప్రార్థించినట్టు ఆయన తెలిపారు.

# జర్నలిస్టులు ప్రజా సమస్యలపై వార్తలు రాయాలి

## -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్య..

వరంగల్, సెప్టెంబర్ 22 (శుభోదయం న్యూస్):
జర్నలిస్టులు ప్రజా సమస్యలపై వార్తలు రాయాలి. వారి బాధ్యతల్లో రాణించాలంటే నిరంతరం అధ్యయనం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యులు బీ. బసవపున్నయ్య అన్నారు. సోమవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్య, అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాజశేఖర్, దయాసాగర్, రఘు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యాలు మహిళ జర్నలిస్టులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డుల ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ సమిష్టి నిర్ణయంమేరకు పని చెయ్యాలని, నిబంధనల ప్రకారం జర్నలిస్టుల సమస్యపై పని చెయ్యాలని సూచించారు. కానీ నాయకత్వం
మారుతుందనే భయంతో వరంగల్ లో తమ సంఘం ఆధ్వర్యంలో కొందరు కమిటీలు వేస్తున్నారని ఆరోపించారు. అవి చెల్లవని, రాష్ట్ర కార్యదర్శుల సమక్షంలో వేసిన ఈ కమిటీనే చెల్లుతుందని తెలిపారు. ప్రభుత్వం త్వరలో జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వబోతుందనితెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలపై వార్తలు రాయాలని, తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ ఇన్ ఛార్జ్ ఈ. చంద్రశేఖర్ మాట్లాడుతూ టీ డబ్ల్యూ జే ఎఫ్ మహాసభల సందర్భంగా వరంగల్ పోరాటస్ఫూర్తిని చూపిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులతో నడుస్తున్న సంఘం టీ డబ్ల్యూ జే ఎఫ్ అని, తమ సభ్యుల కోసం, జర్నలిస్ట్ ల కోసం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు.
జీ రఘు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలకోసం, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు తీర్మాణాలను చేశారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జిల్లా బాద్యులు సతీష్, హనుమకొండ జిల్లా బాద్యులు టీవీ రాజు, అంతడుపుల శ్రీనివాస్,





వరంగల్ జిల్లా నాయకులు ఈర్ల సురేందర్, గాయపు రాజు రెడ్డి, ఆనంతుల రమేష్, బోనాల సాంబయ్య, కిషన్ నాయక్, కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు.
నూతనకమిటీ ఎన్నిక..
టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పొడేటి అశోక్, కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, కోశాధికారి గా గాయపు రాజు రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సదిరం కుమారస్వామి, జిల్లా ఈసీ మెంబర్ ఐత కుమార్, సదిరం రామారావు, తో 15 మంది ఈసీ మెంబర్లును ఎన్నుకోవడం జరిగింది.

# సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులను విస్మరించిన సింగరేణి యాజమాన్యం

### -తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రజా భవన్ లో నిర్వహించిన సింగరేణి గని కార్మికులకు లాభాల వాటా విషయములో 41 వేలమంది పర్మనెంట్ కార్మికులు పనిచేస్తుండగా సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల విషయంలో ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘము పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా వారి సమస్యను అసలు ప్రస్తావనే లేకుండా విస్మరించడం పట్ల, ఎంగిలి మెతుకుల్లాగా కేవలం 5500 వాటాను ప్రకటించడము పట్ల తీవ్ర అభ్యంతరాన్ని నిరసనను తెలియజేస్తున్నాం ఈ చర్య కాంట్రాక్ట్ కార్మికులను నిలువునా దగా చేయడమే అని తెలియజేస్తున్నాం. 6394 కోట్ల వాస్తవిక లాభాల నుండి వాటా ఇవ్వకుండా కేవలం 2360 కోట్ల లాభాల నుండి వాటాను ఇచ్చి 819 కోట్లను కార్మికులకు వాటాగా చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం లో ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 18 నెలలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు పెంచక పోవడం, వీరి శ్రమతోటి వచ్చిన లాభాల నుండి కూడా ఆశించిన స్థాయిలో రాకపోవడం పట్ల కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తిని తెలియ జేస్తున్నారు. ఇటీవల ప్రజా భవన్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో సైతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఇలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదు. కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోచుకొని, వీరికి అతి తక్కువ వేతనాలు ఇచ్చి తద్వారా వచ్చిన లాభాల నుండి వీరికి ఆశించిన స్థాయిలో వాటా లేకపోవడం వీరిని తీవ్ర వివక్షతకు గురి చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లింది. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబాలు పండుగ జరుపుకోవాలని కనీసం అడ్వాన్స్ ఇచ్చే దుస్థితి కూడా సింగరేణిలో లేదు. లాభాల్లో వాటా ఎంగిలి మెతుకుల్లాగా 5500 రూపాయలు బోనస్ ఇవ్వడం సింగరేణి యాజమాన్యం ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనం. కాంట్రాక్ట్ కార్మికులంతా ప్రభుత్వాల, యాజమాన్యాల దయా దాక్షిణ్యాల మీద హక్కులు వస్తాయని భ్రమలు పడకుండా పోరాటమే ఏకైక మార్గంగా, పోరాటాల ద్వారానే హక్కులు వస్తాయని గత చరిత్రను నెమర వేసుకొని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం

## బీర్కూర్ నూతన ఎస్సై మధుసుదన్ నీ కలిసిన పలువురు.



బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ గా మధుసుదన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ యువకులు. బీర్కూర్ లో విధులు నిర్వహించిన రాజశేఖర్ కామారెడ్డి టౌన్ కు బదిలీ కాగా ఆయనను ఆయన చేసిన సేవలను కొనియాడి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆవారీ ప్రవీణ్,కొట్టం సందీప్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా అభియాన్ అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో..

## భారతీయ జనతా పార్టీ సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమం



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్ ): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సూచన మేరకు సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా సోమవారం రోజున రామగుండం కార్పొరేషన్ పరిధిలో సేవా అభియాన్ అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు నమో మారథాన్ యువభారత్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, మరియు సేవా అభియాన్ అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ లు మాట్లాడుతూ.దేశంలో విద్యార్థి యువత సేవా భావం వైపు అడుగులు వేయాలని, తద్వారా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించే దిశగా విద్యార్థి యువత స్ఫూర్తిగా నిలవాలని పిలుపునిచ్చారు. బిజెపి రామగుండం కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య, ఉరుగొండ అపర్ణ, అయిత పవన్, దళిత మోర్చా నాయకులు మచ్చ విశ్వాస్, తడబోయిన నరసయ్య, చెన్నూరి రమేష్, అందే రాజ్ కుమార్, మెరుగు శ్రీనివాస్, బుంగ మహేష్, శివరామకృష్ణ, ఈర్ల శంకర్ ,కొత్త వడ్ల ఆకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బాధితుల కుటుంబాలను పరామర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



జుక్కల్, ఆర్ సి ప్రతినిధి – సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 22 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం పుల్కల్ గ్రామానికి చెందిన బస్వరాజ్ రెడ్డి (ఏఈఓ డోంగ్లీ) గత కొద్ది రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందారు..డోంగ్లీ మండలం ధోతి గ్రామ పార్టీ సీనియర్ నాయకులు సంగ్రామ్ పటేల్ తల్లి కూడా మృతి చెందారు..పిట్లం మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన పవర్ న్యూస్ రిపోర్టర్ పండరి కొన్ని రోజుల క్రితం మృతి చెందారు..పిట్లం మండలం గౌరారం తండాకు చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్ బాబు సింగ్ సోదరులు మాజీ సర్పంచ్ సక్రు నాయక్ మరియు వారి సతీమణి గత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు.విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సోమవారం వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కర్రీ నాగేంద్రబాబు కుటుంబాన్ని పరామర్శించిన...

## మంగపేట మండల అంబేద్కర్ యువజన సంఘం



మంగపేట,మండల రిపోర్టర్- తులసి (శుభోదయం న్యూస్ ): ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కర్రీ నాగేంద్రబాబు అలియాస్ (పండు) తండ్రి ఆదివారం రోజున స్వర్గస్తులయ్యారు వారి కుటుంబంను మంగపేట మండల అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్ ప్రధానకార్యదర్శి జానపట్ల జయరాజుల ఆధ్వర్యంలోసోమవారం రోజున అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు మండల నాయకులు వెళ్లి పరమర్శించారు వారితో మాట్లాడినారు ఇట్టి కార్యక్రమం లో కర్రీ శ్యాంబాబు పరికి శ్రీనివాస్, కర్రీ శ్రీనివాస్, యాసం హరీష్, మంచాల నాగేంద్రబాబు, ఈసంపెల్లి సురేందర్,తదితరులు హాజరైనారు.

# సింగరేణి కార్మికులకు 34 శాతం లాభాల బోనస్ ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



రామగుండం మండలం, రిపోర్టర్- శుభోదయం న్యూస్):దసరా పండుగ సందర్భంగా సింగరేణి కార్మికులకు వరుసగా రెండో ఏడాది ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. సింగరేణి సంస్థ గత ఏడాది సాధించిన విజయాలు, లాభాల ఆధారంగా కార్మికులకు 34 శాతం మేరకు బోనస్ ప్రకటించారు. మొత్తం రూ.819 కోట్ల రూపాయల బోనస్ ప్రకటించడంతో దాదాపు 71 వేల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ %-% సింగరేణి సంస్థ నష్టాల్లో ఉన్న సమయంలో కేంద్రంతో చర్చించి సంస్థను కాపాడినది. కాకా వెంకటస్వామి కృషి. ఆయన త్యాగం వల్లే ఈరోజు సింగరేణి దేశానికి వెలుగులు ఇస్తోంది అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి పాల్గొన్నారు. కార్మికుల సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు బోనస్ నిర్ణయం ఒక చారిత్రాత్మక అడుగు అని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల శ్రమతోనే రాష్ట్రం, దేశం నిలబడుతున్నాయి. వారి త్యాగానికి గౌరవంగా లాభాల్లో వాటా పంచడం పండుగ శుభవార్త అని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులు, సింగరేణి అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బీర్కూర్ నూతన ఎస్సై మహేందర్ ని కలిసిన పలువురు



బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ గా మహేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ యువకులు. బీర్కూర్ లో విధులు నిర్వహించిన రాజశేఖర్ కామారెడ్డి టౌన్ కు బదిలీ కాగా ఆయనను ఆయన చేసిన సేవలను కొనియాడి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆవారీ ప్రవీణ్,కొట్టం సందీప్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ లో సీటు సాధించిన గ్రామీణ ప్రాంత విద్యార్థి



జుక్కల్, ఆర్ సి ప్రతినిధి – సయ్యద్ అతిక్ : సెప్టెంబర్ 22 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని డోంగ్లి గ్రామానికి చెందిన ఆనంద్ పటేల్ కుమారుడు ఆకాష్ పటేల్ నీట్ లో మంచి ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ లో సీటు సాధించాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి ఎంబిబిఎస్ లో సీటు సాధించడంతో ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సహం, కుటుంబ సభ్యుల సహకారంతో ముందుకు సాగానని, డోంగ్లి ప్రాంతంలో పలు గ్రామాలు కనీసం బస్సు సౌకర్యం కూడా లేదని, ఈ ప్రాంతంలో వైద్యం కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి నెలకొందని, దీంతో కష్టపడి వైద్య వృత్తిని ఎంచుకొని వైద్యునిగా ఈ ప్రాంత వాసులకు సేవలందిస్తానని ఆకాష్ అన్నారు. డోంగ్లి విద్యార్థి ఎంబిబిఎస్ లో సీటు సాధించడంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి అభినందించారు

## చికిత్స పొందుతున్న సంజీవ్ కు ఆర్థిక సహాయం అందిస్తున్న సితాలే రమేష్



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణి సంజీవ్ గత వారం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన ఆయన నిజామాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని సంజీవ్ ను ఆదుకునలనే సంకల్పం తో సమాజ సేవకుడు సితాలే రమేష్ ఆయన సామాజిక మాధ్యమం లో పోస్ట్ చేసి సహాయం కోరగా సుమారు 32500 రూపాయలు పోగు చేసి ఆసుపత్రి కి వెళ్లి పరామర్శ హా నగదు ను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమం లో సైదయ్య,కిరణ్, భరద్వాజ్, లక్ష్మీకాంత్, శ్రీకాంత్, గంగ ప్రసాద్ లు పాల్గొన్నారు

## బీర్కూర్ నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్



బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ గా మహేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై మహేందర్ మాట్లాడుతూ.. మండలం లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అసాంఘిక కార్యక్రమాలు, జూదం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తారని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. బీర్కూర్ లో విధులు నిర్వహించిన రాజశేఖర్ కామారెడ్డి టౌన్ కు బదిలీ అయ్యారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి విద్యార్థి మృతి



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్: సెప్టెంబర్ 22 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలోని చిన్న ఎక్లార గ్రామంలో విషాదం నెలకొంది. సోమవారం ఉదయం ప్రమాదవశాత్తూ చెరువులో పడి సాయి చరణ్ (15) విద్యార్థి మృతి చెందినట్లు విద్యార్థి తండ్రి తెలిపారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విజయ్ కొండ సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు. విద్యార్థి మృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

